ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


బుధవారం 31 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 133 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

శ్రీశైలం జలాశయానికి

## పెరుగుతున్న వరద



## తెలంగాణ రైతులకు తీపి కబురు

-రెండో విడత రుణమాఫీ ప్రారంభం
-లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్
-అర్హులకు లక్షన్నర రుణమాఫీ కింద నిధులు విడుదల
-6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల
-రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం అన్న సిఎం రేవంత్




**హైదరాబాద్,జూలై30(అక్షరం న్యూస్):** తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది




## వయనాడ్‌లో విరిగిపడిన కొండచరియలు

వయనాడ్ విపత్తులో పెరుగుతున్న మృతులు
107కు చేరిన మృతుల సంఖ్య
నేటినుంచి రెండ్రోజులు సంతాప దినాలు


**తిరువనంతపురం,జూలై30(అక్షరం న్యూస్):** కరళలోని వయనాడ్ జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. మరోవైపు, వయనాడ్ విపత్తు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నుంచి రెండు రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది. వయనాడ్ జిల్లాలో పశ్చిమ కనుమల నడుమ ఆహ్లాదంగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలమైంది. భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. ఎన్నో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో పదుల సంఖ్యలో ప్రాణాలు ఆ శిథిలాల కింద ఛిద్రమయ్యాయి. వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఈ ఘోర విపత్తులో ఇప్పటివరకు 107 మంది మృతిచెందినట్లు రాష్ట్ర రెవెన్యూ కార్యాలయం వెల్లడించింది. తొలుత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంతమంది బాధితులను సమీపంలోని చురల్‌మల స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. అయితే ప్రమాదవశాత్తూ తెల్లవారుజామున 4 గంటలకు ఈ స్కూల్ సమీపంలో మరోసారి కొండచరియలు పడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో



పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు

## ఆగ్రహం

కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధింపు



## తెలంగాణ రాజకీయాల్లో సంచలనం

తిరిగి సొంతగూటికి గద్వాలఎమ్మెల్యే
అదేబాటలో తెల్లం వెంకట్రావ్ ఉన్నట్లు ప్రచారం



**హైదరాబాద్,జూలై30(అక్షరం న్యూస్):** తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సహజంగానే విపక్ష పార్టీ నుంచి అధికార పార్టీలోకి ఎమ్మెల్యేలు, ఎంపీలు జంప్ అవుతుంటారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నుంచి ఇప్పటి వరకూ అలాగే జరిగింది. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ ఇప్పటివరకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. అవును.. బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలంతా



బీఆర్ఎస్ హయాంలో ఎస్టీలకు

## దక్కని న్యాయం

తన తండ్రి పోడు రైతు కావడంతో చట్టబద్ధంగా భూ పట్టా
అసెంబ్లీలో విమర్శలకు సీతక్క ఘాటు సమాధానం



బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు లేకుంటే

## విస్మరించినట్లు కాదు

కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఇలాగే ప్రస్తావించారు
అయినంత మాత్రాన విస్మరించినట్లు కాదు: నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ,జూలై30(అక్షరం న్యూస్):** బడ్జెట్ ప్రసంగంలో 26 రాష్ట్రాల ఊసే లేదని, అంత మాత్రాన ఆ రాష్ట్రాలకు కేటాయింపులు జరపనట్లు కాదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. బడ్జెట్ పై జరిగిన చర్చకు లోక్‌సభలో మంగళవారం ఆమె సమాధానమిచ్చారు. రెండు రాష్ట్రాలకే అధిక కేటాయింపులు చేశామనడం సరికాదన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పారు



హోంమంత్రి పదవి ఇస్తే..

## కాంగ్రెస్‌లో చేరుతా

బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హాట్ కామెంట్స్



# తెలంగాణ రైతులకు తీపి కబురు



రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని.. అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడ్డీ చెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన అంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం.' అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు.

గత ప్రభుత్వంలో పూర్తిగా మూలనపడ్డ పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి... ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఆయిల్‌పామ్ సరఫరాలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ' రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం. ఆగస్టులో రూ.2 లక్షల్లోపు ఉన్న రుణమాఫీని కూడా అమలు చేస్తాం. పంటలబీమా ద్వారా రైతులకు అండగా ఉంటాం. త్వరలోనే గతంలో కంటే భిన్నంగా రైతుభరోసా విధివిధానాలు రూపొందిస్తాం. ఐదేళ్లలో 5 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ వేయాలని కోరుతున్నాం. అనేక రాష్ట్రాలకు పామాయిల్ సరఫరా చేసే స్థాయికి మనం చేరాలి. రైతేరాజు అనే నినాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్థం చెబుతోందని తుమ్మల అన్నారు. రాహుల్ గాంధీ హామీలు ఇచ్చినప్పుడు అందరూ అనుమానాలు వ్యక్తం చేశారని, వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ రుణమాఫీ చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతుల మేలుకోరే రుణమాఫీపై శరవేగంగా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రెండో విడతగా రుణమాఫీ పొందిన లబ్దిదారులకు ఆయన అభినందనలు తెలిపారు.



# తెలంగాణ రాజకీయాల్లో సంచలనం

ఇప్పుడు మళ్లీ సొంతగూటి వైపు చూస్తున్నారట. ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి.. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్‌లోనే ఉంటానంటూ రిటర్న్ అయ్యారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. ఇప్పుడు మనసు మార్చుకుని సొంత పార్టీలోకి వచ్చేశారు. మంగళవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఆయన.. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. అయితే, కృష్ణమోహన్
ఘర్‌వాపసీతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగలగా.. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు పార్టీని వీడి వెళ్లిన మిగతా ఎమ్మెల్యేలను సైతం తిరిగి రప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సైతం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవాళ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని తెల్లం వెంకట్రావ్ కలిశారు. అనంతరం కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఇవాళో రేపో ఆయన కూడా బీఆర్ఎస్‌లోకి పునరాగమనం చేస్తారని గట్టి ప్రచారమే నడుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాల్లో మాత్రమే గెలుపొంది.. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. దీంతో ఆ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు వరుసగా బీఆర్ఎస్‌ను వీడటం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దాదాపు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరే కాదు.. ఇంకో పది మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారని, బీఆర్ఎస్‌కు విపక్ష హోదా ఉండని కాంగ్రెస్ నేతలు గట్టి ప్రకటనలే చేశారు. ఆషాఢమాం అయిపోయిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని హస్తం పార్టీ నేతలు జోరుగా ప్రచారం చేశారు. ప్రకటనల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. అయితే, ఇక్కడే చిన్న ట్విస్ట్ చోటు చేసుకుంది. ఓవైపు చేరికలుంటాయని భావించిన కాంగ్రెస్‌కు.. ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి రూపంలో రివర్స్ షాక్ తగిలింది. కాంగ్రెస్ వద్దు బీఆర్ఎస్ కావాలి అంటూ రిటర్న్ అయ్యారు. ఈయనొక్కరే కాదు.. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మరికొందరు ఎమ్మెల్యేలు సైతం తిరిగి సొంత గూటికి చేరుతారని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ పునరాగమనం దాదాపు ఫిక్స్ అవగా.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కూడా తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతారని గులాబీ పార్టీ అగ్రనేతలు చెబుతున్నారు. తెలంగాణలో ప్రస్తుతానికైతే ఎమ్మెల్యేల ఫార్వర్డ్, రివర్స్ జంపింగ్ గేమ్స్ నడుస్తున్నాయి. కాంగ్రెస్ నేతలైతే పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇందుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యిందని చెబుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ మాత్రం ఘర్ వాపసీ కార్యక్రమం చేపట్టింది. తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వాళ్లు తిరిగి వస్తారని, వారితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం తమ పార్టీలోకి వస్తారని గులాబీ పార్టీ పెద్దలు ప్రకటిస్తున్నారు. మరి రానున్న రోజుల్లో ఘర్ వాపసీ ఊపందుకుంటుందా? లేక కాంగ్రెస్ చెప్పినట్లు ఉన్నోళ్లను సైతం లాగేసుకుంటుందా? అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

## శ్రీశైలం జలాశయానికి
# పెరుగుతున్న వరద
### ఏడు క్రస్ట్ గేట్లు ఎత్తి సాగర్‌కునీటి విడుదల

**శ్రీశైలం,జూలై30(అక్షరం న్యూస్):**
ఎగువ నుంచి శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరుగుతున్నది. దీంతో అధికారులు ఏడు క్రస్ట్‌గేట్లను 10 అడుగులమేర ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్‌కు నీటిరాక పెరిగింది. మంగళవారం జూరాల ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి నుంచి 19,653 క్యూసెక్కులు, క్రస్ట్‌గేట్ల ద్వారా 2,61,543 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. సుకేశుల నుంచి 1,07,246 క్యూసెక్కుల నీరు విడుదలై సాయంత్రానికి 3,88,460 క్యూసెక్కుల నీరు చేరుకోగా.. రిజర్వాయర్ నుంచి 4,13,178 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలైనట్లు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 207 టీఎంసీలుగా ఉన్నది. కుడిగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 25,684 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల నీటితో విద్యుత్ ఉత్పత్తి ద్వారా చేసి దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. మరో వైపు శ్రీశైలం జలాశయం డ్యామ్ గేట్లు ఎత్తివేయడంతో శ్రీశైలం రహదారులన్నీ పర్యాటకులతో సందడిగా మారాయి. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు శ్రీశైలం బాటపడుతున్నారు. మరో వైపు రిజర్వాయర్‌కు వరద పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తగా ఎవరూ వెళ్లొద్దని సీఐ ప్రసాదరావు హెచ్చరించారు. మంగళవారం ఉదయం టూరిజంశాఖ అధికారులకు, మత్స్యకారులకు నోటీసులు జారీ చేశారు. నీటి ప్రవాహం తగ్గే వరకు పడవలు నడపొద్దని సూచించారు.

# బీఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెర

**ఎమ్మెల్యేల యూటర్న్ అంటూ ప్రచారం**
**అలాంటిదేమీ లేదు..మరికొందరు చేరుతారు**
**మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డిల ధీమా**
**బీఆర్ఎస్ డ్రామాలను నమ్మరన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**





**హైదరాబాద్,జూలై30(అక్షరం న్యూస్):**
ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని.. అదంతా గులాబీ నేతలు చేసుకుంటున్నా ప్రచారమేనని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంటకటరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఇదంతా బిఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలని అన్నారు. తమ ఎమ్మెల్యేలు జారి పోవడంతో కొత్త డ్రామాలకు తెరలేపారని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి తేల్చిచెప్పారు. మంగళవారం నాడు అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్
చేశారు. పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారని అన్నారు. తమ దగ్గరకి వచ్చిన నేతలు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉంటారని చెప్పారు. తమ దగ్గర ప్రేమ రాజకీయాలు ఉంటాయని అన్నారు. ఎవరు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..తిరిగి సొంతగూటికి చేరుతున్నారని వస్తున్న వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. చాంబర్ కు వెళ్లినంత మాత్రానా పార్టీలో చేరినట్లా అని ప్రశ్నించారు. కేటీఆర్ కూడా నా చైర్ దగ్గరకు వచ్చి మాట్లాడారా?. ఆయన కాంగ్రెస్ లో చేరినట్లేనా అని అన్నారు. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అలాగే కలిసి ఉంటాడు.. ఆయన ఎక్కడికి వెళ్లడు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టిగా చెప్పారు. జగదీష్ రెడ్డి నేను అన్న మాటలకు ఒప్పుకున్నారు.. సీఎంరేవంత్ రెడ్డి ఫారిన్ వెళ్లే నేను ఉన్నాగా చూసుకోవడానికి .. బీఆర్ ఎస్ నేతలకు నేను చాలు అని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో ప్రధానిని కలుస్తా.. రాష్ట్ర రహదారుల కోసం నిధులు అడుగుతా అన్నారు. బీఆర్ ఎస్ ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ఇస్తామన్నారు. ఉప్పల్- నారపల్లి ఫ్లై ఓవర్ కు త్వరలోనే రీ టెండర్ పిలుస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మత్తు పనులు చేపడతామన్నారు. ఎస్ ఎల్ బీసీ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత చాలా కీలకమైనది.. కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడే ఆ పార్టీపై ఆశలు వదులుకున్నారు. కేసీఆర్ కు ప్రజలమీద ప్రేమ లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురు కలిసి రేవంత్ రెడ్డిని ఓడించలేకపోయారు అని అన్నారు. ఎమ్మెల్యేలు ఎవరు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌కు అక్కడి స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ కావాలనే లీక్‌లు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన అందరూ ఎమ్మెల్యేలు పార్టీలోనే ఉంటారని.. బీఆర్ఎస్ నుంచి ఇంకా ఎమ్మెల్యేలు వస్తారని ఆది శ్రీనివాస్ తేల్చిచెప్పారు. తాను కచ్చితంగా మంత్రిని అవుతానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ శాఖకు మంత్రి అవుతాననేది మాత్రం చెప్పలేనని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేను తానని గుర్తుచేశారు. తనకు మంత్రి పదవి రాకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మంగళవారం నాడు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్ర జనాభాలో 40శాతం జనాభా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించినట్లేనని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ పార్టీలో బి తొలగించి
తిరిగి టి పెట్టే దమ్ముందా అని మాజీ మంత్రి కేటీఆర్‌కు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. డిఎంకె, టిఎంసి లాంటి పార్టీలకు ఒక ఫిలాసఫీ ఉందని బీఆర్ఎస్‌కి ఏ ఫిలాసిఫీ ఉందని ప్రశ్నించారు. అధికారం ఉన్నపుడే బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఏం చేయలేకపోయిందని.. ఇప్పుడేం చేస్తారని అన్నారు.గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డికి ఓపిక లేదని.. నియోజకవర్గంలో ఆయన చెప్పినట్లు పార్టీ యావత్ ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన మనుషులకు అవకాశాలు ఉండాలి అని అడిగారని.. దానికి కుడా సరే అన్నామని చెప్పారు. జిల్లాలో బీసీ మహిళా అయిన జెడ్పీ చైర్మన్‌ను ఎక్కడికి రావొద్దన్నారని.. ఆమెను అధికార కార్యక్రమాలకు పిలవద్దు అన్నారని ఇది సాధ్యం కాదని తేల్చి చెప్పామని అన్నారు. మంగళవారం నాడు శ్రీనివాస్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి పార్టీలో అధికారులపై గ్రిప్ సంపాదించుకోవాలన్నారు. రాష్ట్రంలో
పథకాలు అమలు కావడం లేదన్నారని.. అన్నీ చేసి చూపిస్తున్నామని తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో కుంభకోణం గురించి ప్రజలందరికి తెలుసునని చెప్పారు.

## పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు
# ఆగ్రహం

**న్యూఢిల్లీ,జూలై30(అక్షరం న్యూస్):**
పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం అమలు చేయకపోవడపై కేంద్రంపై సీరియస్ అయ్యింది. భారత సైన్యంలో రీటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్‌లకు చెల్లించే కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్‌ర్యాంక్ వన్ పెన్షన్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్ల తరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సుప్రీం కోర్టు నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. పెన్షన్ విషయంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఏళ్లతరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నాళ్లు ఇది కొనసాగుతుంది? 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోంది. అయినా నిర్ణయం తీసుకోలేదు' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది. కేంద్రం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టీ వాదిస్తూ.. క్షమాపణలు మాత్రమే చెప్పగలను. మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. మూడు నెలల గడువు ఇవ్వండి' అని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆరు సమస్యలున్నాయని.. వీటిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఇందుకోసం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తొలుత అందుకు న్యాయస్థానం నిరాకరించినప్పటికీ.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు పేర్కొంది.

## బీఆర్ఎస్ హయాంలో ఎస్టీలకు దక్కని న్యాయం

**హైదరాబాద్,జూలై30(అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూముల చట్టాల ద్వారా ఎస్టీలకు 2006లో లబ్ధి చేకూర్చిందని మంత్రి సీతక్క తెలిపారు. తన తండ్రి పోడు రైతని, ఏళ్లుగా పోడు చేసుకుంటూ బతుకునతున్నడని, నేటికీ కొండలు,గట్టల్లోకి వెళ్లి కాయకష్టం చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే చట్టబద్ధంగా తనతండ్రికి పోడు పట్టా లభించిందే తప్ప..నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా కావడం వల్ల కాదని అన్నారు. దీనిపై ప్రభాష్యాలు చెప్పేవారు, గిరిజనులను అవమానించడమే అవుతుందన్నారు. శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస నేతలు ఎస్టీలకు ఏమీ చేయలేదని విమర్శించారు. పదేళ్ల పాలనలో ఎస్టీలకు ఎన్ని ఉద్యోగాలిచ్చారో... ఎంత మందికి ఇళ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బడ్జెట్‌లో అందరికీ న్యాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. భారాస పాలనలో ఎస్టీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని సీతక్క విమర్శించారు. సీతక్క తల్లిదండ్రుల పోడుభూములపై సభలో భారాస ఎమ్మెల్యే ప్రశ్నించగా ఆమె స్పందించారు. చట్టప్రకారమే వారికి పోడుభూముల హక్కు వచ్చిందన్నారు. ఈరోజు కూడా తన తండ్రి అడవిలో పని చేసుకుంటున్నారని చెప్పారు. అడవిని ఆధారంగా చేసుకుని బతికే కుటుంబాలు తమవని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మంది ప్రజాప్రతినిధులు రైతుబంధు తీసుకుంటున్నారని చెప్పారు. కానీ తాను ఒక ఆదివాసీ అయినందుకే తన తల్లిదండ్రుల పోడుభూముల హక్కులపై భారాస నేతలు పదేపదే ప్రశ్నిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి చిల్లర విమర్శలు తగవని అన్నారు.

## వయనాడ్‌లో విరిగిపడిన కొండచరియలు

కొట్టుకుపోయాయి. కొండచరియల పడటంతో వందల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. చురల్‌మలలో కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. వీరిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే ఎడతెరిపి లేని వర్షం కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ముండక్కైలో ఈ మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడినట్లు సమాచారం. వరద, బురద ప్రవాహంతో వందల మంది కొట్టుకుపోయినట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం సహాయక బృందాలు గాలింపు చేపడుతున్నారు. డ్రోన్లు, జాగిలాలతో అన్వేషణ సాగిస్తున్నారు.

## బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు లేకుంటే
# విస్మరించినట్లు కాదు

గతంలో యూపీఏ పాలనలో రాష్ట్రాకు కేటాయింపుల లెక్కలు వెల్లడించారు. వరుసగా మూడోసారి ఎన్డీయేకు అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలని, ప్రధాని మోదీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచి అధికారం ఇచ్చారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఏ రంగానికీ ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు లేవని చెప్పారు. కొవిడ్ అనంతరం మన ఎకానమీ వేగంగా ఎదుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రా,కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల పేర్లను ప్రస్తావిస్తూ , ఆయా రాష్ట్రాల కొనసాగుతున్న పనులు, కేటాయింపులను ఉదాహరించారు.

## హోంమంత్రి పదవి ఇస్తే..
# కాంగ్రెస్‌లో చేరుతా

**హైదరాబాద్,జూలై30(అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధం అంటూ ..హోంమంత్రి పదవి ఇస్తూ చేరుతాను అంటూ బహిరంగంగానే ప్రకటించారు. అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రి మల్లారెడ్డి మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. ఎప్పటి నుంచి ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఏనాడూ ఆయన ఈ వార్తలను ఖండించిన దాఖలాలు కూడా లేవు. పార్టీ మారే అంశంపై బహిరంగంగానే ప్రకటించేశారు. తనకు హోంమంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు మల్లారెడ్డి ప్రకటించారు. మరి ఇందుకు సీఎం అంగీకరిస్తారా? అని కూడా మల్లారెడ్డి సందేహం వ్యక్తం చేశారు. వందశాతం సీఎం తనను రానివ్వడని కూడా అన్నారు. తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే మధ్యవర్తిత్వం చేయాలని జర్నలిస్టులను సైతం కోరారు. హోంమంత్రి పదవి ఇచ్చేటట్లు సీఎంతో మాట్లాడాలని జర్నలిస్టులను మల్లారెడ్డి కోరారు. బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి గెలిస్తే తన ప్లేస్ వేరే లెవెల్‌లో ఉంటుండేనని అన్నారు. తాము మూడోసారి గెలిస్తే ఖచ్చితంగా హోంమంత్రి అవుతుండేనని అన్నారు.
'బీఆర్ఎస్ మూడోసారి గెలిస్తే.. రాష్ట్ర హోంమంత్రి అవుతుండే. సంవత్సరానికి నాలుగు సినిమాలు తీసేవాడిని. కొత్త శాటిలైట్ ఛానెల్ పెట్టేవాడిని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో హోంమంత్రి పదవి సీఎం దగ్గర ఉంది. శాసనసభలో నన్ను ఎవరూ టచ్ చేయడం లేదు. నన్ను టచ్ చేస్తే ఒక్కొక్కరి సంగతి చెప్తాను. అప్పటి దాకా నా నోటికి తాళం వేసుకుని ఉంటాను. నా ఇంట్లో ఇన్‌కమ్ ట్యాక్స్ తనిఖీలు చేసిన అధికారులే షాక్ అయ్యారు. ఒక్క రూపాయి కూడా ఐటీ వాళ్లకు దొరకలేదు. డబ్బులు ఏమయ్యాయి అని నోరెళ్లబెట్టారు. ఇండియాలో మల్లారెడ్డి ఒక్కడే ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారిపై ఎఫ్ఐఆర్ చేయించింది. ఒక అధికారిపై కేసు పెట్టాలంటే దమ్ము ఉండాలి.' అని చెప్పారు మల్లారెడ్డి.

# చిత్తశుద్ధితో హామీల అమలుకు కాంగ్రెస్ కృషి !

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నది. పక్షం రోజుల్లో రెండు విడతల రుణమాఫీ చేపట్టింది. అలాగే అసెంబ్లీలో ప్రజాస్వామ్యయుతంగా చర్చలు సాగుతున్నాయి. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఏనాడూ చర్చ జరిగిన సందర్భం లేదు. ఎమ్మెల్యేలు మాట్లాడుతుండగానే మైక్ కట్ అయ్యేది. వారికి మాట్లాడే అవకాశం ఉండేది కాదు. నాలుగైదు రోజులు అసెంబ్లీ జరిపి మమ అనిపించేవారు. పద్దులను మమ అనిపించేవారు. మాట్లాడే వారికి ఛాన్స్ వచ్చేది కాదు. సస్పెండ్ చేసి బయటకు పంపేవారు. పూర్తిగా సభనుంచి బహిష్కరించి, ఇద్దరు ఎమ్మెల్యేలను అనర్హులను చేసిన ఘనత కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం దక్కించుకుంది. కానీ ఇప్పుడు అసెంబ్లీ జరుగుతున్న తీరు చూస్తుంటే మళ్లీ పాతరోజులు గుర్తుకు వస్తున్నాయి. తప్పులు చేసి, అప్పులు చేసి, జనాలకు కుచ్చుటోపీ పెట్టిన నాటి బిఆర్ఎస్ నేతలు కూడా స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. ఏడు నెలల ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇదంతా కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛగానే చూడాలి. ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే రెండో విడత రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసింది. భారీ కార్యక్రమం ఏర్పాటు చేసి తమ లక్ష్యశుద్ధిని, చిత్తశుద్ధిని చాటుకుంది. గత ఏనిమిది నెలలుగా ప్రభుత్వాన్ని గాడిలో పెట్టుకుంటూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలపై శ్వేతపత్రాలను విడుదల చేస్తూ..హామీలను అమలు చేస్తూ సాగుతోంది. ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ తన హామీలకు గ్యారెంటీ ఇస్తోంది. కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ వస్తోందని ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. ఒక్కో హామీని నెరవేర్చే క్రమంలో అత్యంత ముఖ్యమైన రుణమాఫీలో లక్షన్నర రుణమాఫీని ఎట్టకేలకు మంగళవారం అమలు చేశారు. అలాగే 2లక్షల రుణాలను కూడా పంద్రాగస్ట్ లోగా పూర్తి చేయాలన్న సంకల్పాన్ని ప్రకటించింది. మిగతా హామీలను కూడా గ్యారెంటీ ఇస్తున్నారు. కాంగ్రెస్ అంటే కుమ్ములాటలు అన్న గత చరిత్రను కాలరాస్తూ సమిష్టిగా ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి సంక్షేమం తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో రైతురుణమాఫీ కీలక అడుగుగా భావించాలి. లక్ష వరకు రుణాలను మాఫీ చేసిన రెండు వారాల్లో లక్షన్నర హామీని కూడా మంగళవారం అమలు చేశారు. ఈ క్రమంలో రైతన్నల ఖాతాల్లో మాఫీ నగదు జమ కానుంది. ఇకపోతే రుణమాఫీకి స్పష్టమైన విధానాలు ప్రకటించారు. రైతుభరోసా విషయంలో కూడా స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. రైతురుణ మాఫీ విషయంలో ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటున్న సిఎంగా రేవంత్ ముందుంటారు. అందులోనూ అర్హులకే రుణమాఫీ ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం.కెసిఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రుణమాఫీ హామీ సక్రమంగా నెరవేరలేదు. పదేళ్ల పాటు డొల్ల మాటలతో, మసిపూసి మారేడుకాయ చేశారు. అయినా ఒక్కో అవినీతి బయటపడుతున్న కొద్దీ కాంగ్రెస్‌పై ఎదురు దాడితో తమ అవినీతి, అక్రమాలను, బంధుప్రీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అసెంబ్లీ వేదికగా వారు చేస్తున్న ప్రసంగాలే ఇందుకు నిదర్శనం. విద్యుత్ కొనుగోళ్లు, ఫోన్ ట్యాపింగ్, జిఎస్టీ స్కామ్ తదితర స్కాంలు బయటపడుతున్నా నోరు మెదపకుండా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలా ఎదురుదాడి చేసేందుకు అసెంబ్లీలో అవకాశం కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకేదేనని చెప్పాలి. ఏపని చేసినా విమర్శలు చేయడమే పనిగా బిఆర్ఎస్ నేతలు పెట్టుకున్నారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు తొలుత రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసారు. ఇప్పుడు 30వ తేదీన లక్షన్నర రుణమాఫీని అమలు చేశారు. రెండోదశ రుణమాఫీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో పంట రుణాల



మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాల ను విడుదల చేసింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకోకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మొత్తంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పక్కాగా కార్యాచరణతో ముందుకు సాగుతున్న వేళ బిఆర్ఎస్, బిజెపిలు సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నారు. గత పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్ నేతలు, కేంద్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని బిజెపి నేతలు ఇక్కడ మాత్రం విర్యలు చేసి పబ్బం గడుపు కోవాలని చూస్తున్నారు. అదేపనిగా తప్పుడు ప్రచారంతో పక్కదారి పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. లేదు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా మంగళవారం సాయంత్రంలోపు రైతులరుణ ఖాతాల్లో రూ.లక్షన్నర వరకు డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు బ్యాంకర్లకు ఆదేశాలు వెళ్లాయి. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి ప్రభుత్వం అడుగులు వేసింది. మొత్తం 31వేల కోట్ల రుమాఫీని పూర్త ఇచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకం ఆధారంగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలి. వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దని సూచనలు ఇచ్చారు. మొత్తంగా అసెంబ్లీలో ప్రజాస్వామ్యం నిలిచింది. రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామీ అమలు జరిగింది. 500 కే సిలిండర్ ఇస్తున్నారు. 200కే విద్యుత్ ఇస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కూడా శ్రీకారం చుట్టారు. అవికూడా త్వరలోనే పట్టాలకు ఎక్కనున్నాయి. ఇందుకు కాంగ్రెస్ పార్టీని అభినందించాల్సిందే. అన్నింటికి మించి పారదర్శకంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి బృందాన్ని అభినందించాల్సిందే.

# నేటితో ముగియనున్న ఐటి రిటర్న్స్

## దాఖలు చేయకుంటే జరిమానాలు తప్పవు



న్యూఢిల్లీ,జూలై30: ఆదాయపు పన్ను చెల్లింపుదారులు రిటర్నులను దాఖలు చేసేందుకు గడువు జులై 31 బుధవారంతో ముగియనుంది. ఇప్పటికైతే పొడిగించే సూచనలేవీ కనిపించడం లేదు. గతేడాది కూడా ఇలాగే పొడిగించలేదు. గడువు దాటిన తర్వాత అపరాధ రుసుముతో చెల్లించే వీలున్నప్పటికీ.. పాత విధానం (క్షటె బిజీలీ సఃణతిపః) ఎంచుకునే వారు మాత్రం ప్రయోజనాలు కోల్పోవాల్సి ఉంటుంది. ఎవరైతే పాత పన్ను విధానంలో ఐటీఆర్గ ÷ల్ చేయాలనుకుంటున్నారో పెనాల్టీ చెల్లించడంతో పాటు అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ అవసరం లేని వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు జులై 31లోపు ఐటీఆర్‌ను ఫైల్ చేయాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం రెండు రకాల పన్ను విధానాలు అమల్లో ఉన్నాయి. అందులో కొత్త పన్ను విధానమే డిఫాల్ట్‌గా ఉంటుంది. గడువులోపు ఐటీఆర్ దాఖలు చేస్తే ఏది ప్రయోజనకరమైతే ఆ విధానానికి మారే అవకాశం ఉంటుంది. నిర్దేశిత గడువు దాటిన తర్వాత కొత్త పన్ను విధానం మాత్రమే అమల్లో ఉంటుందని ఐటీఆర్ వెబ్‌సైట్ పేర్కొంటోంది. అంటే పాత పన్ను విధానం ఎంచుకునే ఆప్షన్ ఉండబోదు. డెడ్‌లైన్ ముగిశాక బిలేటెడ్ ఐటీఆర్‌ను కేవలం కొత్త పన్ను విధానంలో మాత్రమే దాఖలు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పాత పన్ను విధానంలో మినహాయింపులు క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని ట్యాక్స్‌పేయర్లు కోల్పోతారు. దానివల్ల కొత్త పన్ను విధానం కింద అదనంగా పన్ను చెల్లించాల్సి రావొచ్చు. మరోవైపు ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో ఇప్పటికీ చిన్న చిన్న సమస్యలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో పాటు గడువు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గడువు పెంచే ఉద్దేశమేదీ లేదని ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే స్పష్టంచేసింది. జులై 30వ తేదీ వరకు 6 కోట్ల మందికి పైగా రిటర్నులు దాఖలు చేయగా.. అందులో 70 శాతం మంది కొత్త పన్ను విధానాన్నే ఎంచుకున్నారని రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా వెల్లడించారు.

## ప్రత్యేక తెలంగాణలో మాకు అన్యాయం

హైదరాబాద్,జూలై30:

ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తరవాత తమప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని సిర్పూరు బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అసెంబ్లీ వేదికగా ఆవేదన చెందారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు ఇస్తారా..? లేక మమ్మల్ని పక్కన ఉన్న మహారాష్ట్రలో కలుపుతారా..హరీష్‌బాబు రాష్ట్ర ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శాసనసభలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంగళవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ 'మా ప్రాంతంపై ఎందుకో చిన్నచూపు, తీవ్ర వివక్ష ఉందని అసహనం వ్యక్తం చేశారు. బ్జడెట్ కేటాయింపులూ లేవు, ప్రాజెక్టులూ లేవని ఆవేదన వ్యక్తం చేస్తూ నిధులైనా ఇవ్వండి లేదంటే మమ్మల్ని మహారాష్ట్రలో కలపండి' అంటూ ఎమ్మెల్యే హరీష్‌బాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. బీజేపీ ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో కాకరేపాయి. ఉత్తర తెలంగాణపై వివక్ష ఎందుకు చూపుతున్నారని నిలదీశారు. తుమ్మిడిహెట్టికి కేంద్రం సహకరిస్తుందని అన్నారు. తమ ప్రాంతానికి బ్జడెట్లో నిధుల కేటాయింపులు లేవని ఆవేదన చెందారు. తమకు జీవన ప్రమాణాలు పెంచి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కెళ్లారని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టుల మీద ఉన్న శ్రద్ధ ఉత్తర తెలంగాణ మీద కూడా చూపాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ మీద వివక్షే, ఇప్పుడు ప్రత్యేక తెలంగాణలో కూడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మీద వివక్ష చూపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాంతాల అభివృద్ధి కోసం హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టవచ్చని అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుందని చెప్పారు.

అవసరమైతే బీజేపీ ఎమ్మెల్యేలు అందరం కలిసి వెళ్లి కేంద్రాన్ని ఒప్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ బాటలోనూ కాంగ్రెస్

## రునమాఫీని పూర్తిస్థాయిలో చేయకపోవడం దారుణం

## పద్దులపై చర్చలో బిజెఎల్‌పి నేత మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,జూలై30:**

రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకే బిఆర్ఎస్ అక్కడ కూర్చొందని, ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ నడవటం బాధాకరమని బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ రుణ మాఫీకి 30 వేల కోట్లకు పైగా బ్జడెట్ అవసరమని, కాని అంత బ్జడెట్ రుణమాఫీకి కేటాయించలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చెప్పిన లెక్కల ప్రకారం 70 లక్షల మంది రైతులు తెలంగాణలో ఉన్నారని, కాని ఇందులో కోత విధించినట్లు తెలుస్తోందన్నారు. ఏ ప్రాతిపాదికన రైతులను ఎంపిక చేశారని ఆయన ప్రశ్నించారు. వరంగల్ సభలో ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తామని ఒప్పుకున్నారని, మెలికలు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఏడాది రైతు బంధు పడలేదని, సీజన్ రైతు బంధు విడుదల చేయాలని కోరారు. రైతు బందుకు , రైతు భరోసా కు వేర్వేరు నిధులు కేటాయించాలన్నారు. రైతు భరోసాపై అసెంబ్లీ లో చర్చ పెడతామని ముఖ్యమంత్రి చెప్పారని, చర్చ ఎప్పుడు పెడతారో చెప్పాలని కోరారు. కౌలు రైతుల గోస పట్టించుకునే నాథుడే లేరని, తెలంగాణలో దాదాపు 15 లక్షల కౌలు రైతు లు ఉన్నారని, వారు మీరిచ్చిన హామీతో మీకు ఓటేశారని మహేశ్వర్ రెడ్డి అన్నారు. కౌలు రైతు లకు ఇస్తామన్న పెట్టుబడి సహాయం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. పంట బోనస్ రూ. 500 ఇవ్వాలని, ఎన్నికల హామీలు భారెడు నిధులు మాత్రం జానెడు అనే విధంగా ఉందన్నారు. బ్జడెట్ అంకెల గారడీ గా ఉందని ఆయనన్నారు. వ్యవసాయానికి 49 వేల కోట్లు అవసరమైతే బ్జడెట్‌లో రూ. 31 వేల కోట్ల ఇచ్చారని తెలిపారు. కెసిఆర్ మాదిరిగానే సన్న బియ్యం కు బోనస్ ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే.నన్నారు. ఇన్పుట్ సబ్సిడీ ఎప్పటిలోగా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో గత 7 నెలల కాంగ్రెస్ పాలనలో 150 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. గత బిఅర్ఎస్ ప్రభుత్వం రైతులను విస్మరించినందునే వారు అక్కడ కూర్చున్నారని తెలిపారు. భూమాత పోర్టల్ వచ్చేది ఎప్పుడని నిలదీశారు. భూ సర్వే తో నష్టపోయిన ఎంత మందికి మీరు న్యాయం చేశారు? రెవెన్యూ ట్రిబ్యునల్ కసరత్తు మొదలైందా? అని ప్రశ్నించారు. పేదల భూములు కేసిఆర్ లాక్కున్నారని. ఆ భూములు వెనక్కి తీసుకొని న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ చెప్పిన మాటేమిటని ప్రశ్నించారు. గులాబి పార్టీ ఎంఎల్‌ఏలు లక్షల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. ఆ లెక్క ఏమైనా తెలిసిందా? అని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 24 లక్షల ఎకరాల అసైన్ భూమి ఉంటే ఇప్పుడు 5 లక్షల



మాత్రమే ఉందని, అవి ఎవరు లాక్కున్నారు ? దాని లెక్క ఏమైనా తెలిసిందా? అని ప్రశ్నించారు. దానిపై ఎంక్వైరీ ఏమైనా వేశారా? దీనిపై సిబిఐ ఎంక్వైరీ కి సిద్ధమా? కాళేశ్వరం స్కాం ను సిబిఐ ఎంక్వైరీ కి ఇచ్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ విదేశీ కంపెనీ అధీనంలో ఉందని, విదేశీ కంపెనీకి అప్పజెప్పేందుకు బాధ్యులు ఎవరని అడిగారు. దీనిపై ఇప్పటి వరకు విచారణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దీని వెనకున్న మతలబు ఏమిటి? లక్షల ఎకరాల భూమిని బిఆర్ఎస్ బాకాసురులు తింటే ఎందుకు ఎంక్వైరీ లేదు? అని ప్రశ్నించారు. ధరణి సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారని నిలదీశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నేరవేర్చకుంటే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు కౌంటర్ ఇస్తూ రెండు రోజుల క్రితం కేంద్రం రాష్టానికి ఏమిచ్చింది అనేది వివరించామని, కేంద్రం ఇచ్చిన నిధుల మీద చర్చ కు సిద్ధమని అన్నారు. ధరణి లో జరిగిన అవినీతి పై విచారణ అడిగితే స్జబెక్ట్ డివియేట్ చేస్తున్నారన్నారు. డీన్ని బట్టి చూస్తే ఇద్దరి మధ్య ఉన్న అవగాహన ఒప్పందం అర్థం అవుతోందన్నారు. మీతో కాకుంటే సిబిఐ కి సిఫార్సు లేఖ రాయండని, 24 గంటల్లో సిబిసి ఆమోదం తీసుకొచ్చే బాధ్యత తనదని మహేశ్వర్ రెడ్డి అన్నారు.

## వయనాడ్ విషాదంపై రాహుల్ ఆవేదన

### తక్షణం సహాయచర్యలపై లోక్‌సభలో ప్రస్తావన

### అదనపు పరిహారం అందించాలని వినతి



న్యూఢిల్లీ,జూలై30:వయనాడ్‌లో విషాదంలోపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. దాదాపు 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. అదనపు పరిహారం అందించాలని కోరారు. వయనాడ్ విషాదం నేడు పార్లమెంట్‌లోని లోక్‌సభలో చర్చకు వచ్చింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ అంశంపై మాట్లాడుతూ వయనాడ్‌లో పలుమార్లు కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటి వరకు దాదాపు 70 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన ముండక్కై గ్రామంలో నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది. రక్షణ మంత్రి, కేరళ ముఖ్యమంత్రితో నేను చర్చించాను. అంతేకాదు.. బాధితులకు తక్షణమే నష్టపరిహారం పెంచి పంపిణీ చేయాలన్నారు. వయనాడ్, పశ్చిమ కనుమల్లో గత కొన్నేళ్లుగా చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ముప్పు పొంచి ఉంది. ఇటువంటి ఘటనలు మన దేశంలో పెరిగిపోయాయి. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పర్యవరణ విపత్తులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో వాటిని ఎదుర్కోవడానికి అవసరమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వయనాడ్‌లో కొండచరియలు, బురద విరుచుకుపడిన ఘటనలో ఇప్పటి వరకు 63 మరణించారు. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు ఒకరిని రక్షించాయి. ఈ బృందాలు బాధితులను నదిపై నుంచి తరలిస్తున్నాయి. ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. హెల్త్ వర్కర్ల లీవ్‌లను తక్షణమే రద్దు చేశారు. మృతుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో.. మృతదేహాలను బంధువులకు అప్పగించేందుకు సమీప వైద్యశాలల్లో పోస్టుమార్టం ప్రక్రియను వేగవంతం చేశారు. మరో 108 అంబులెన్స్‌లను అదనంగా వయనాడ్ తరలించనున్నారు. కోజికోడ్, కన్నూర్, త్రిశూర్ మెడికల్ కాలేజీల నుంచి ప్రత్యేక వైద్య బృందాల తరలింపు చేపట్టారు. అవసరాన్ని బట్టి తాత్కాలిక ఆసుపత్రి, మార్చురీ ఏర్పాటుకు సన్నాహాలు. దీంతోపాటు కేరళ మెడికల్ సర్వీస్ కార్పొరేషన్ నుంచి అదనపు ఔషధాల తరలింపునకు ఆదేశాలు.

## యూపిలో మరోమారు కులాల కుంపట్లు

లక్నో,జూలై30: లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఊహించని దెబ్బకొట్టిన ఉత్తర్‌ప్రదేశ్‌లో కులసమీకరణాలు బాగా ఉపయోగ పడ్డాయి. కులగణనతో పాటు, కుల సమీకరణ ఆధారంగా కాంగ్రెస్, సమాజా÷-÷-వాదీ పార్టీలు ప్రజల్లోకి వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారు. ఇప్పుడు ఇదే కుల సమీకరణాలతో రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ఇప్పటి ఉంచే పావులు కదుపుతున్నారు. మరో రెండేళ్లలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి. జరిగిన నష్టాన్ని పూడ్చుకుని మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని కమలనాథులు భావిస్తుంటే.. లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వివిధ సామాజికవర్గాలను ఆకట్టుకుంటూ కలసికట్టుగా కమలదళాన్ని ఓడించాలని విపక్ష కూటమి పార్టీలు సమాజ్‌వాదీ, కాంగ్రెస్ భావిస్తున్నాయి. ఈ క్రమంలో వివిధ వర్గాల ప్రజలను ఆకట్టుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థిని చిత్తు చేసే ప్రయత్నాల్లో రెండు కూటములు మునిగి తేలాయి. యాదవులు మినహా ఇతర ఓబీసీ సామాజికవర్గాలు, అగ్రవర్ణాలు, దళిత వర్గాల్లో కొందరి అండతో వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చిన బిజెపిని లోక్‌సభ ఎన్నికల్లో ఈ

మూడు వర్గాలు దెబ్బకొట్టాయి. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని విపక్షాలు చేసిన ప్రచారం ప్రభావంతో దళిత, ఓబీసీ వర్గాల్లో చాలా మంది దూరమవగా.. టికెట్ల కేటాయింపులో ఠాకూర్లకు తగిన ప్రాతినిథ్యం, ప్రాధాన్యత దక్కలేదన్న ఆక్రోశానికి తోడు.. తమ వర్గానికే చెందిన యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను బీజేపీ అగ్రనాయకత్వం దూరం పెడుతోందన్న భావన ఆ వర్గం ఓటర్లలో నెలకొంది. ఫలితంగా వారంతా కలసికట్టుగా బీజేపీకి పూర్తి వ్యతిరేకంగా పనిచేశారు. తమ సంఖ్యాబలం పెద్దగా లేనప్పటికీ, రాష్ట్రంలో భూస్వామ్య సామాజికవర్గమైన ఠాకూర్లు అనేక ఇతర వర్గాలను ప్రభావితం చేయగలరు. ఈ కారణాలు బీజేపీకి శరాఘాతంగా మారాయి. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు (80) ఉన్న ఈ రాష్ట్రంలో కమలదళం గత ఎన్నికలతో పోల్చితే ఏకంగా 9.57 శాతం ఓట్లను కోల్పోయి 43.31శాతం ఓట్లతో కేవలం 36 సీట్లను గెలుపొందగలిగింది. అదే సమయంలో విపక్ష కూటమి 19.05 శాతం ఓట్లను పెంచుకుని 43.52శాతంఓట్లతో 43 సీట్లను గెలుపొందింది.

ఇప్పుడు ఇదే సూత్రం ఆధారంగా కులగణన డిమాండ్‌ను కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఇది తమకు లాభిస్తుందన్న భావనలో ఉంది. పార్లమెంటులో కూడా అవకాశం వచ్చినప్పుడల్లా కులగణన అంశాన్ని లేవనెత్తుతోంది. ఈ క్రమంలో రానున్న రాజరీయాల్లో మరింతగా లబ్ది పొందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

అధికార, విపక్ష కూటముల మధ్య ఓట్ల శాతంలో పెద్ద తేడా లేనప్పటికీ బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ దాదాపు 10 శాతం ఓట్లను కోల్పోవడంతో సీట్ల సంఖ్యలో భారీగా కోత పడింది. ఈ ఎన్నికల ఫలితాలపై జాతీయ, రాష్ట్రస్థాయిలో అంతర్మథనం, ఆత్మపరిశీలన చేసుకున్న కమలదళం.. తమకు దూరమైన దళిత, ఓబీసీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది. బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచిన ఓబీసీల్లో విశ్వాసం కల్గిస్తూ.. దళితవర్గాలను ఆకట్టుకోవడంపై బీజేపీ దృష్టి సారించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత యూపీలో పార్టీలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నియమితులైన వారిలో ఓబీసీ, దళిత వర్గాలకు చెందిన నేతలకు అగ్రభాగం దక్కింది. మోడీ ప్రభుత్వం శనివారం కొత్తగా ఆరుగురు గవర్నర్లను నియమించింది. వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నేతలున్నారు. ఒకరు సంతోష్ కుమార్ గంగ్వార్ కాగా, మరొకరు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య. సంతోష్ కుమార్ గంగ్వార్‌ను జార్ఖండ్ గవర్నర్‌గా నియమించగా, లక్ష్మణ్ ఆచార్యను అస్సాం గవర్నర్‌గా నియమిస్తూ.. మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. గవర్నర్ నియామకానికి ముందు, స్వామి ప్రసాద్ మౌర్య రాజీనామాతో ఖాళీ అయిన శాసన మండలి స్థానానికి మౌర్య సామాజిక వర్గానికి చెందిన బహోరన్ లాల్ మౌర్యను బీజేపీ ఎమ్మెల్సీగా చేసింది. సంతోష్ కుమార్ గంగ్వార్ మరియు బహోరన్ లాల్ మౌర్య ఇద్దరూ ఓబీసీ వర్గాలకు చెందిన నేతలే. ఇకపోతే లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య దళిత వర్గానికి చెందిన నేత. ఓబీసీ ఓట్ల ఆధారంగానే ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన రాజకీయ అజ్ఞాతవాసాన్ని ముగించింది 2014 నుంచి వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చింది. అదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ తన రాజకీయ పునాదిని వెనుకబడిన తరగతులు, దళిత్, అల్ప సంఖ్యాక్ వర్గాలకు మాత్రమే పరిమితం చేయకుండా, అగ్రవర్ణాల్లో గణనీయమైన సంఖ్యలో ఉన్న బ్రాహ్మణులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తోంది. తద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది రాష్ట్ర అధికార పీఠంపై పాగా వేయాలని అఖిలేశ్ యాదవ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆ పార్టీ శాసనసభాపక్ష నేతగా బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మాతా ప్రసాద్ పాండేను నియమించారు. నిజానికి ఈ బాధ్యతను తమ కుటుంబానికి చెందిన శివపాల్ యాదవ్ లేదా పార్టీలో సీనియర్లుగా ఉన్న ఇంద్రజిత్ సరోజ్, రామ్ అచల్ రాజ్‌భర్ తూఫానీ సరోజ్ వంటి ఓబీసీ నేతల్లో ఒకరిని నియమిస్తారని అందరూ భావించారు. కానీ అందరి ఊహలు, అంచనాలను తలకిందులు చేస్తూ అఖిలేశ్ యాదవ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. అప్పటి వరకు ఓబీసీల పేరుతో యాదవులకు మాత్రమే ప్రాధాన్యత దక్కగా, దళిత రాజకీయాల్లో 'జాతవ్' వర్గానికి చెందిన దళితులకు మాత్రమే ప్రాధాన్యత దక్కింది. బీజేపీ సోషల్ ఇంజనీరింగ్ ఫలితంగా ఈ రెండు వర్గాల్లో మిగతా సామాజికవర్గాలు కమలదళం వెంట నడిచాయి. బీజేపీ సోషల్ ఇంజనీరింగ్ ఫలించలేదు. యాదవులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తారన్న ముద్రను చెరిపి వేయాలన్న సంకల్పంతో అఖిలేశ్ యాదవ్ తన కుటుంబానికి చెందిన 5 గురు యాదవులకు తప్ప మరెవరికీ టికెట్ ఇవ్వకుండా ఇతర ఓబీసీ వర్గాలకు టికెట్లు కేటాయించారు. ఫలితంగా కుర్మీ, కొయేరీ, నిషాద్ వంటి ఓబీసీ కులాలు ఈసారి సమాజ్‌వాదీ పక్షాన నిలిచాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 56 శాతం జనాభా ఉన్న ఓబీసీలు రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. అందుకే అన్ని పార్టీలు ఈ వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఓబీసీ కులాల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే, బీజేపీ, దాని మిత్రపక్షాల ఓట్ల శాతం తగ్గుముఖం పట్టగా, ఎస్పీ, కాంగ్రెస్ కూటమికి లబ్ది చేకూరింది. ఓబీసీ ఓట్లు జారిపోవడంతో యూపీలో బీజేపీ సీట్లు 2019తో పోలిస్తే 29 సీట్లు తగ్గాయి. ఈ సీట్ల సంఖ్యతో బీజేపీ మెజారిటీకి దూరంగా ఉండి మిత్రపక్షాల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మిగిల్చిన చేదు అనుభవం నుంచి తేరుకున్న కమలదళం 2027 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించింది. తన రాజకీయ సమీకరణాలను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తోంది. ఇందుకోసం రాష్ట్రంలో జరిగే అన్ని నియామకాల్లోనూ ఓబీసీలకే పట్టం కడుతున్నారు. ఓబీసీలను తమకు అనుకూలంగా మలచుకునేందుకు బీజేపీ కింది స్థాయి నుంచి కసరత్తు ప్రారంభించింది. జూలై 29న లక్నోలో బీజేపీ ఓబీసీ విభాగం సమావేశం నిర్వహించింది. ఇందులో సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. అదే సమయంలో లోక్‌సభ ఎన్నికల నాటికి ఏర్పడిన రాజకీయ వాతావరణాన్ని 2027 వరకు కొనసాగించడమే కాకుండా 2024లో వచ్చిన ఓట్ల శాతాన్ని మరింత పెంచుకునేందుకు ఎస్పీ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకుగా భావించే బ్రాహ్మణ వర్గాన్ని తమవైపు తిప్పుకోవడం కోసం మాతా ప్రసాద్ పాండేను శాసనసభా పక్ష నేతగా నియమించింది. యూపీలో దాదాపు 10 శాతం బ్రాహ్మణ ఓటర్లు ఉన్నారు. వారిలో వీలైనంత ఓటుబ్యాంకును తమవైపు తిప్పుకోవాలని ఎస్పీ చూస్తోంది.

## గద్దర్ అవార్డులకు మేం సుముఖం

### సిఎం రేవంత్ ప్రకటనపై స్పందించిన మెగాస్టార్

హైదరాబాద్,జూలై30:విశ్వంభర అవార్డు ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సినీనటుడు చిరంజీవి స్పందించారు. సినిమా అవార్డులను పునరుద్ధరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గద్దర్ అవార్డులు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనను ఫిలిం ఛాంబర్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సోమవారం హైదరాబాద్ లో జరిగిన విశ్వంభర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ .. గద్దర్ అవార్డులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను టాలీవుడ్ స్పందించలేదని అన్నారు. ప్రతి యేటా జనవరిలో అందించే నంది అవార్డులను గద్దర్ అవార్డులతో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త కార్యక్రమాన్ని అమలు చేయాలనేదానిపై సూచనలు చేయాలని టాలీవుడ్ ను కోరారు సీఎం రేవంత్ రెడ్డి.. అయితే సినీ పరిశ్రమ మౌనంగా ఉంది. సినీ పరిశ్రమ పెద్దలనుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరం అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎట్టకేలకు సినీనటుడు చిరంజీవి స్పందించారు. అవార్డులను పునరుద్ధరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. గద్దర్ అవార్డులు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనను ఫిలిం ఛాంబర్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు చిరంజీవి.

## రామకృష్ణ సేవా సమితి కి అయిదు వేల రూపాయలు అందించిన పలు దాతలు




నిరుపేదల దహన సంస్కారాలకి, ఇతర ఆర్థిక అవసరం లకి

ఆర్థిక సహాయం అందచేత

మానవసేవే మాధవసేవ మాధవ సేవగా సర్వప్రాణి సేవ

భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస దివ్య ఆశీస్సులతో

స్వామి వివేకానంద బోధనలు మరియు రచనల పేరణచే

రామకృష్ణ సేవా సమితి చొప్పదండి

చొప్పదండి/ కరీంనగర్, జులై 30 (అక్షరం న్యూస్ )

రామకృష్ణ సేవా సమితి చొప్పదండి వారు చేసే నిరుపేదల దహన సంస్కారాలకి, ఇతర ఆర్థిక సహాయం లకి పలువురు దాతలు అయిదు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు.రామకృష్ణ సేవా సమితి చొప్పదండి సభ్యులు మరియు దాతల ద్వారా నిర్వహించబడుతున్న నిరుపేదల అంతిమ సంస్కారాల ఆర్థిక సహాయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలను రామకృష్ణ సేవా సమితి వారు తెలిపారు.

రామకృష్ణ సేవా సమితి ద్వారా అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం కోరిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం నిర్విరామంగా కొనసాగడం గురించి సహృదయులైన దాతలు స్పందించి 5000 రూపాయలు ప్రకటించం గలరని,ప్రకటించిన ప్రతి దాతకు క్రమ సంఖ్య నంబరు కేటాయించడం జరుగుతుందని, ప్రకటించిన ప్రతి దాత చేతుల మీదుగా వారి క్రమ సంఖ్య ప్రకారం నిరుపేద బాధితులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంద%అఱ%,సహృదయులైన సభ్యులు, దాతలు స్పందించగలరని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య కోరారు.

అయిదు వేల రూపాయలు అందించిన దాతల వివరాలు

1.చెట్ల రామ్ కిషన్ 2ఉడుత శంకరా చార్య 3.తాటిపెల్లి సతీష్

4.తాటిపెల్లి సందీప్ 5.సింహాచలం ప్రభాకర్ చార్యులు 6.బొల్లం ప్రవీణ్

7.తాళ్లపెల్లి గంగయ్య 8.బద్దుల గంగయ్య పై దాతలు రామ కృష్ణ సేవా సమితి వారికీ, వారు చేసే ఆర్థిక సహాయం ల కొరకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు

## ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా చింతకింది శంకర్



కోహెడ/సిద్దిపేట, జూలై 30(అక్షరం న్యూస్)ఎస్సీ డిపార్ట్మెంట్ సిద్దిపేట జిల్లా వైస్ చైర్మన్ గా కోహెడ మండలం సముద్రల గ్రామానికి చెందిన చింతకింది శంకర్ ను నియమిస్తూ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ నియమకపత్రన్ని అందజేశారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో జిల్లా వైస్ చైర్మన్ భాద్యతలు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు మరియూ పదవికి సాకరించిన ప్రతి ఒక్కరికీ కృత్ణతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజయ్య, మార్క సత్తీష్, అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రూరల్ మండల అధ్యక్షులు నరహరి, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్ గౌడ్ , కొదాడి రమేష్, పుట్ల యేసేపు, రాజేష్, రాజు ,నర్సింలు,కుంచెం రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఆదివాసి గిరిజన విద్యార్థి మృతి..





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జులై 30 / అక్షరం న్యూస్

దమ్మపేట మండల పరిధిలోని ఆర్లపెంట ప్రభుత్వ పాఠశాల నందు రెండవ తరగతి చదువుతున్న ఆర్లపెంట గ్రామానికి చెందిన తోలేం అరుణ్ వయసు 7 సంవత్సరాలు అనే విద్యార్థి ప్రతిరోజు లాగానే మంగళవారం కూడాపాఠశాలకు బయలుదేరి వెళ్లాడు,కానీ ఎవరూ ఊహించని విధంగా విగత జీవిగా కనిపించాడు. పాఠశాల ఆవరణ నందు ఉన్నటువంటి కాలువలో తమ కుమారుడు శవమై తేలడం పట్ల తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా మారింది, తమ కుమారుడి మరణం వల్ల స్థానిక పాఠశాల సిబ్బందిని నిందించాలో, ప్రభుత్వ పాఠశాల యొక్క, మరియు విద్యార్థినీ, విద్యార్థుల యోగక్షేమాలు వీడి కనీస సౌకర్యాలు, పాఠశాల నందు చేయలేకపోయారని, స్థానిక గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వారావుపేట మాజీ టిఆర్ఎస్ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు సంఘటనా స్థలానికి చేరుకుని ఇంతటి దుర్భరమైనపరిస్థితి, కన్న తల్లిదండ్రుల కడుపు కోతకు గురికావడం, నేటి పాలకుల వైఫల్యమే అని, మృతి చెందిన బాలుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి అని తెలియజేశారు. బాలుని తండ్రి ఫిర్యాదు మేరకు దమ్మపేట ఎస్సై కిషోర్ కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామాజరిపించారు.

# "ఆలోచన మంచిదే, ఆచరణ లోపించిందనే కదనానికి" కదిలిన యంత్రాంగం...

### అక్షరం వార్త కు స్పందన










భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జులై 30 / అక్షరం న్యూస్:-

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక ప్రాచుర్యం పొందిన అక్షరం దినపత్రికలో సోమవారం ప్రచురించిన కథనానికి, స్థానిక పంచాయతీ సిబ్బంది హుటాహుటిన మంగళవారం పంచాయతీ వ్యాప్తంగా దోమల నివారణ చేపట్టారు. ఈ దోమల నివారణ కొంతవరకు మేలు చేసినా,అసలు ఉన్నటువంటి సమస్యలను త్వరలోనే మెరుగుపరచాల్సిందిగా పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.ఈ విషయం పట్ల స్థానిక పంచాయతీ సెక్రెటరీ ని అక్షరం దినపత్రిక వివరణ కోరగా త్వరలోనే పంచాయతీ పరిధిలోని అన్ని సమస్యలనుపరిష్కరిస్తానని,స్థానిక పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామస్తులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

## విజయవంతమైన వైద్య శిబిరం..






భద్రాద్రి కొత్తగూడెం, జూలై 30 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజ్ కుమార్ ఆదేశాల మేరకు ఆ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వారు విద్యార్థులతో కలిసి పెద్ద తండా గ్రామం రేగళ్ల పిహెచ్సిలో తేదీ: 30.07.2024 న కుటుంబ దత్తత కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు ఇంటింటికి సర్వే నిర్వహించి జనాభా వివరాలు, ఆంత్రోపోమెట్రీ కొలతలను నమోదు చేసి గ్రామంలోని కుటుంబ సభ్యులందరికీ అంటువ్యాధులు మరియు దీర్ఘ కాలిక వ్యాధులను గూర్చి పరీక్షించారు.

ఈ కార్యక్రమంలో 340 ఫ్యామిలిలు అందులో మొత్తం 1298 జనాభకి పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనిత యెల్డి, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ సంతోష్కుమార్, డాక్టర్ మనోహర్ ప్రకాష్, డా. భూపతి రెడ్డి, డాక్టర్ జశ్వంత్,

%మీాఔ% - శ్రీమతి భద్రమ్మ, %ఎముశ్రీష్ట జుఎబఎ్ఘశీతీం% శ్రీమతి ఆమని, శ్రీమతి కృష్ణవేణి, శ్రీమతి లక్ష్మీభాయ్, ల్యాబ్ టెక్నీషియన్ విష్ణు మరియు సహాయక సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షా సాప్తాహ కార్యక్రమం




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 29/ అక్షరం న్యూస్ : విద్యార్థులు చక్కగా చదువుకోని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శివరాంపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటి అధ్యక్షులు పడమటి శ్రీధర్రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం నాలుగో వార్షికోత్సవం పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షా సాప్తాహ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, పడమటి శ్రీధర్రెడ్డిలు మాట్లాడుతూ వారం రోజులుగా కార్యక్రమం విజయవంతం జరగడానికి సహకరించినందుకు గాను ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు ట్రాన్స్ఫార్పై వచ్చిన ఉపాధ్యాయుల కొత్త పాత అనే బేదం లేకుండా సహకరించడం అభినందనీయమన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో ఉపాధాయ్యుల కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాలకు సానపెట్టుకోని క్రమశిక్షణ గల పైరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నర్సింహా చారీ, రూప, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశ్యం...



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం /తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్)

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం టేకులపల్లి లోని మహిళా ప్రాంగణంలో మహిళా సమాఖ్యలకు నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సదస్సులో మహిళా శక్తి కార్యక్రమం, స్త్రీ, వైద్య, ఆరోగ్య సమస్యలు, స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాలు, జీవనోపాదులు, బ్యాంక్ లింకేజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ల పురోగతి తదితరుల అంశాల పట్ల మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సంఘసభ్యులు, మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు. మహిళా శక్తి పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపర్చాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పలు రకాల పరిశ్రమలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన, స్థైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారన్నారు. చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువులు మార్కెట్, ప్రజల డిమాండ్ మేరకు చేయడం ద్వారా విజయం సాధించవచ్చున్నారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలన్నారు. మహిళా సంఘంలోని గ్రూప్ సభ్యులందరూ సమన్వయంతో కృషిచేసి అభివృద్ధి సాధించాలి.

మహిళా సంఘాలు అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై అధికారులు ప్రోత్సహించాలన్నారు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, మహిళలకు సరైన విధంగా పౌష్టికాహారం అందించాలని, అలాగే గుడ్లు ,ఐరన్ మాత్రలు అందేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వాతావరణ మార్పు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామ స్థాయి బృందాలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి త్రాగునీరు, శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత ఎప్పటికప్పుడు పాటించాలన్నారు.బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మిగులు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. నిధుల కొరత లేదని, పూర్తయిన పనులకు వెంట వెంటనే చెల్లింపులు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, మహిళా ప్రాంగణం అధికారిణి విజేత, గౌతమి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు టి. సుహాసిని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది : పట్లోళ్ల కార్తీక్రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 30/ అక్షరం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఏ మాత్రం తగ్గలేదని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసే వారిని పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తుంచుకుంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతంలో ప్రతి నాయకుడు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, బక్కని సాయి, రాజు, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి..



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం/ తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్ )

లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రివర్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుతలలో కలిపి మన జిల్లాలో మొత్తం 91 వేల 973 మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 57 వేల 857 మంది రైతులలో దాదాపు 51 వేలకు పైగా రైతులకు రూ. 258 కోట్ల 25 లక్షల 75 వేల 451 ల మొత్తం రైతుల ఖాతాలలో జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ అన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 34 వేల 116 మంది రైతులకు రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ పథకం పై రైతులు ఫిర్యాదులను నమోదు చేసుకొని, పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ అన్నారు.

రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు.

అనంతరం వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశమై వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు, క్రొత్త ప్రయత్నాలు చేయాలన్నారు. రైతు వేదికలలో టాయిలెట్లు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు తదితర అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తామన్నారు. కలెక్టరేట్ ప్రవేశం వద్ద రైతు కుటుంబం, వ్యవసాయ భావనతో పెయింటింగ్ లు వేయించినట్లు, రైతులు, వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత ను దృష్టిలో పెట్టుకొని ఇట్టి పెయింటింగ్ లు వేయించినట్లు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సంబంధ, రైతు అభివృద్ధి, సంక్షేమానికి వ్యవసాయ అధికారులు చేపట్టే చర్యలకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వర రావు, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష సంపద, పంటల రక్షణ చర్యలు చేపట్టండి..

లోక్ సభ లో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

సత్వర చర్యలు చేపడుతున్నామని

కేంద్ర మంత్రి లిఖిత సమాధానం.




ఖమ్మం/తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్)

ఖమ్మం: వృక్ష సంపద రక్షణ, వ్యవసాయ భూమి స్వాధీన అంశాలపై ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వకంగా మంగళవారం సమాధానం ఇచ్చారు. రైతుల జీవనోపాధిని నాశనం చేస్తూ, అభివృద్ధి కోసం భూమిని సృష్టించేందుకు చెట్లు, వ్యవసాయ పంటలు ఎక్కువగా నేలమట్టం అవుతున్నాయన్నది వాస్తవం కాదా అని ఎంపీ ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ముందస్తు సమాచారం లేకుండా.. ప్రత్యామ్నాయంగా నాటే విధానం చేపట్టకుండా వృక్షాలను నరికేస్తున్నారని తెలిపారు. భూమికి ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారం ఇప్పించాలని అన్నారు. కేంద్రం తీసుకుంటున్న చర్యలు వివరించాలని కోరగా.. కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ స్పందించి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. రైతుల కోసం జాతీయ విధానం-2007 (%చీఖీ%-2007) కింద, రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ జీవ సంభావ్యత ఉన్న భూములను సాగు చేయలేని భూమి, లవణీయత, ఆమ్లత్వం వంటి వాటితో ప్రభావితమైన భూములను పారిశ్రామికంగా సహా వ్యవసాయేతర అభివృద్ధి కార్యకలాపాల కోసం కేటాయించాలని సూచించబడ్డాయని తెలిపారు. వృథాగా ఉన్న భూమి, నీటిపారుదల లేని భూమిలో ప్రాజెక్టులను ఏర్పాటు చేయవచ్చని సిఫార్సు చేసిందని తెలిపారు. చెట్ల రక్షణ మరియు నిర్వహణ ప్రధానంగా రాష్ట్రాల బాధ్యత అని పేర్కొన్నారు. న్యాయస్థానాల ఆదేశాల ప్రకారం చెట్ల నరికివేతకు సంబంధించిన అనుమతిని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలు మంజూరు చేస్తాయని..ఇంకా, భూసేకరణ, పునరావాసం విషయాలు పారదర్శకంగా ఉండేలా చూస్తున్నామని జవాబిచ్చారు.

## ప్రమాదకరంగా ఉన్న ఎండిపోయిన చెట్లను తొలగించిన 4 వ వార్డ్ కౌన్సిలర్

చేపూరి హేమ -సత్యనారాయణ





చొప్పదండి/ కరీంనగర్, జులై 30( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణములోని 4వ వార్డ్ పరిధిలోని భూపాలపట్నం రోడ్డులో ఎండిపోయిన చెట్లను తొలగించినట్లు వార్డ్ కౌన్సిలర్ చేపూరి హేమ - సత్యనారాయణ తెలిపారు.

గత 4 రోజులు గా కురుస్తున్న వర్షాల కారణంగా వార్డు పరిధిలోని భూపాలపట్నం రోడ్డుకు ఇరువైపులా ఎండిపోయి ఉన్న చెట్లు ప్రమాదకరంగా ఉండి అటు వైపు వెళ్ళే ప్రజల పైన, వాహనాల పై విరిగి పడుతున్నాయని తన దృష్టికి తీసుకు వచ్చారని, మిగిలిన చెట్లు పడే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలకు, భూపాలపట్నం, వెదురుగుట్ట, పెద్దాపూర్, జూలపెల్లి గ్రామాల ప్రజలు ఇబ్బంది కలగకుండా ఆ ఎండిపోయిన చెట్లను తొలగించడం జరిగిందని కౌన్సిలర్ తెలిపారు. దీనికి సహకరించిన మున్సిపల్ చైర్మెన్, కమిషనర్, కౌన్సిలర్ సిబ్బందికి పట్టణ, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా..

ఖమ్మం/తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్)

బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో గంగిశెట్టి రాకేష్, 20 సం,, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె. ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..

రఘునాధపాలెం మండలానికి చెందిన 10 ఏళ్ల బాలిక 2022 నవంబర్ 26 న స్కూల్ నుంచి ఇంటికి వచ్చి ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై రఘునాధపాలెం మండలం, బూడిదంపాడు గ్రామానికి చెందిన గంగిశెట్టి రాకేష్ బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారీ కూలీ పనుల వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2022 నవంబర్ 27 న స్థానిక రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాప రాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ జి.హరీందర్ రెడ్డి వాదించారు.

విచారణ అధికారులు ఏసీపీ అంజనేయులు, భస్వారెడ్డి,భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ జి.రవి కిషోర్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, బి. రామూర్తి ఎస్ఐ,కె.శ్రీనివాసరావు హెచ్‌సి,కె. మోహన్ రావు హెచ్‌సి హోమ్ గార్డు అయ్యూబ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**లక్షన్నర వరకు రుణమాఫీతో రైతుల్లో ఆనందం**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి**

కరీంనగర్/చిగురుమామిడి /జులై 29(అక్షరం న్యూస్)

రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణమాఫీ చేసి తీరుతామని మరోసారి ప్రకటించిందని... అయితే ప్రతిపక్షాలు సాధ్యం కాదని ఎద్దేవా చేసినా.. సీఎం రేవంత్ రెడ్డి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అన్నారు. రైతులకు రూ.లక్షన్నర వరకు రుణమాఫీ చేసినందుకు రైతులతో కలిసి మంగళవారం ఆనందాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో అపోహలకు తావు లేదని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎంత గగ్గోలు పెట్టినా.. రైతులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ మాఫీ చేయడంతో...ప్రతిపక్షాలకు ఏమి మాట్లాడాలో తెలువడం లేదని ఎద్దేవా చేశారు. త్వరలోనే రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ అవుతుందని స్పష్టం చేశారు.

# లక్షన్నర రుణమాఫీ చారిత్రాత్మకం..

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం..**



ఖమ్మం/ వైరా జూలై 30 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ అసెంబ్లీ:రెండు లక్షల రుణమాఫీ దేశ చరిత్రలోనే సంచలనమని ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీసుకున్న సాహసోపేత నిర్ణయని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. రైతు ఋణమాఫీ రెండో విడత కార్యక్రమం సందర్భంగా వైరా నియోజకవర్గ ప్రాంత రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న సంక్షేమాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్థిక వెసులు బాటు గురించి అలోచించకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి మొదటి విడతలో లక్షలోపు రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేసి నేడు రెండో విడతలో లక్షన్నర లోపు ఋణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్నారు.ఎన్ని అడ్డంకులెదురైనా కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో భాగంగా రాహుల్ గాంధీ రైతులకిచ్చిన మాట కోసం సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ,వెనుకడుగు వేయరని ఆయన కొనియాడారు.అలాగే చివరి విడతలో రెండు లక్షల్లోపు రుణ మాఫీ కూడా ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని,ఇచ్చిన హామీ ప్రకారం ఇంత పెద్ద ఎత్తున ఋణమాఫీ చేస్తుంటే ప్రతి పక్షాలకు ఏం చేయాలో పాలు పోక అనవసర విమర్శలకు దిగుతుందని రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు.

అందుకే రైతులంతా వారి కపట ప్రేమను గుర్తు పెట్టుకోవాలని కోరారు.తాజా బడ్జెట్ లో వ్యవసాయ,దాని అనుబంధ రంగాలకు కేటాయించిన నిధులు గమనిస్తే ఇది రైతు సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమని అర్థం చేసుకోవాలని కోరారు.

అర్హులందరికీ రుణ మాఫీ బ్యాంకు ఖాతాల్లో జమవుతుందని సాంకేతిక కారణాలు,పట్టా రాని వాళ్ళకు,ఇతర సమస్యల వల్ల ఎవవరికైనా రాకపోతే అనవసరంగా ఆందోళన చెందవద్దని,వైరా నియోజకవర్గ రైతుల సమస్యలను అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని రైతుల పక్షాన న్యాయం జరిగేలా చెయ్యాలని కోరారు.

ప్రజలకు మంచి చేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే స్థానిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి ప్రోత్సహించాలన్నారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు సాగునీరు విడుదల చేయాలి...

రిజర్వాయర్ ను సాగర్ జలాలు తో నింపాలి.

తెలంగాణ రైతు సంఘం, ఆధ్వర్యంలో

ఆయకట్టు రైతులు ఇరిగేషన్ అధికారులకు వినతి.

ఖమ్మం/వైరా జూలై 30 (అక్షరంన్యూస్)

వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు సాగునీరు విడుదల చేయాలని, సాగర్ జలాలతో నింపాలని తెలంగాణ రైతు సంఘం, వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత రబీ సీజన్లో వైరా రిజర్వాయర్ ఆయకట్టు లో సాగునీరు విడుదల చేయకపోవడం వల్ల పంటలు వేయలేదు, ఈ సీజన్లో వర్షాలు సానుకూలంగా కురుస్తున్న నేపథ్యంలో వరి సాగు కు నీరు విడుదల పై సత్వరమే నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు, వైరా రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ మంచినీరు పంపిణీ కి వినియోగించిన నీటిని సాగర్ జలాలతో నింపాలని అలా ప్రభుత్వం చేయకపోవడం తో సాగు నీరు విడుదల కాక ఇరవై వేల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకంగా మారుతోంది అని సాగర్ జలాలతో వైరా రిజర్వాయర్ నింపాలని కోరారు, ఆగస్టు మొదటి రెండవ వారంలో గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు విడుదల చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసినందున వరి నాట్లు అలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న నీరు నారుమళ్ళు కు విడుదల చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు,జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, పైడిపల్లి సాంబశివరావు,హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం,కురుగుంట్ల శ్రీనివాసరావు,పల్లె బోయిన కృష్ణ, పారుపల్లి కృష్ణారావు,మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకట్, మల్లెంపాటి ప్రసాద్,పుచ్చకాయల రామయ్య చిత్తారు మురళి , కొంగర సుధాకర్,సామినేని గోవిందరావు, రుద్రాక్షల నరసింహాచారి,వడ్లమూడి మధు, సిఐటియు నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బాజ్జోజ్ రమణ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి పాలిట యమపాశమైన పాల వ్యాన్

- **అన్న వద్దకు వెళ్లి వస్తూ.. తమ్ముడు అనంత లోకాలకు**
- **డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి**

హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 30(అక్షరం న్యూస్):

తన అన్న హనుమకొండ హాస్టల్ లో ఉండి చదువుకుంటున్నాడు. అంతకుముందు అన్నదమ్ములు ఇద్దరు ఒకే పాఠశాలలో చదువుకునేవారు. ఆదివారం వస్తుందన్న ఆనందంలో అన్న తల్లిదండ్రులకు ఫోన్ చేసి తమ్ముడు ని హాస్టల్ కి తీసుకురావాలని కోరాడు. హాస్టల్ కి వెళ్లిన తమ్ముడు, అన్నతో కలిసి ఆనందంగా ఆడుకున్నాడు. తల్లిదండ్రులతో కలిసి సరదాగా గడిపిన క్షణాలు మరువకముందే, తిరుగు ప్రయాణంలో మూత్ర విసర్జన చేస్తుండగా ఒక్కసారిగా పాల వ్యాన్ బాలుడిని యమపాశమై కబలించింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి



మండలం వంగర క్రాస్ రోడ్ వద్ద ఈనెల 28 న బైక్ ను, పాల వ్యాన్ ఢీకొట్టగా బైక్ పై ఉన్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన భీమర రమేష్ గౌతమి దంపతులు తమ కుమారుడు హిమాన్షు (6)తో కలిసి హన్మకొండకు వెళ్లి వస్తున్నారు. ఈ క్రమంలో హన్మకొండ వైపు వెళ్తున్న ములుకనూరు పాల డెయిరీ వ్యాన్ అతివేగంతో వచ్చి బైక్ ను ఢీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో రమేష్ తో పాటు అతని భార్యకు గాయాలు కాగా, కుమారుడు హిమాన్షు హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. తన కొడుకు మృతి చెందిన విషయం తల్లికి తెలియదు. ప్రస్తుతం గౌతమి కోమాలో ఉండగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా మద్యం మత్తులో డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలైంది. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసుకున్న ముల్కనూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, పండిట్ పిఇటీలను అప్గ్రేడ్ చేయించిన ఘనత పిఆర్టియుదే...



పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి

ఖమ్మం/ తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం తల్లాడ అన్నారుగూడెం బిల్లుపాడు నూతనకల్లు, మిట్టపల్లి, కుర్నవల్లి, పినపాక గ్రామాల్లోని హైస్కూళ్లను సందర్శించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి మాట్లాడుతూ 52 సంవత్సరాల సంఘం చరిత్రలో ఎంతోమంది ముఖ్యమంత్రులతో కలిసి పనిచేసి ఉపాధ్యాయ లోకానికి వందల జీవోలు , మెరుగైన పిఆర్సీలు ఇప్పించిన ఘనత పిఆర్టియుదే అని తెలిపారు. మా పిఆర్టియు సంఘం చేసేదే చెబుతుందని, చేప్పేదే చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, తల్లాడ మండల అధ్యక్షులు రఫీక్ పాషా, ప్రధాన కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర జిల్లా బాధ్యులు కమలాకర్ రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వరరావు, నున్నా.శ్రీను, పోలూరి.వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, పులి.శ్రీనువాసరావు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఇద్దరు అంగన్వాడీ టీచర్ లకి ఘన సన్మానం



-పాల్గొన్న అంగన్వాడీ అధికారులు, అంగన్వాడీ టీచర్ లు

చొప్పదండి /కరీంనగర్, జులై 30 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం అర్నకొండ సెక్టర్ నుండి ఇద్దరు అంగన్వాడి టీచర్లు ఎన్ సరోజన (చొప్పదండి), కె శేషిరేఖ (రాగంపేట) పదవీ విరమణ చేశారు.వారితో కలిసి పనిచేసిన తోటి అంగన్వాడి టీచర్లు పదవీ విరమణ చేసిన వారి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు, వారితో ఉన్న అనుబంధాలను పంచుకున్నారు. తోటి అంగన్వాడి టీచర్లు చిన్న చిరు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ టి రమ ,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ బి.సాగర్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 30/ అక్షరం న్యూస్ :దర్గాజా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్న వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బి.సాగర్‌గౌడ్ కోరారు. కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు గంధంగూడ ప్రాంతాల్లోని సర్వే నెంబర్ 33,34లలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని మంగళవారం గండిపేట మండల తహసీల్దార్‌కు గ్రామస్తులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సాగర్‌గౌడ్ మాట్లాడుతూ బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు, గంధంగూడ ప్రాంతంలోని సర్వే నెంబర్ 33,34లోని ప్రభుత్వ స్థలం ఉందన్నారు. గతంలో ఇందిరమ్మ గహాల కోసం ఈ స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పుడు కొంత మంది నాయకులు వారి కుటుంబ సభ్యులు కలిసి ప్లాట్‌లలోని 160%-%175 వరకు కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. వెంటనే అక్రమార్కులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో సైతం పలు ఫిర్యాదులు అందించామన్నారు. వెంటనే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వాటిని కూల్చివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచాలి ..



సీజన్లో వచ్చే వ్యాధుల పట్లఅప్రమత్తంగా ఉండాలి.

కౌన్సిలర్ మాదినేని సునీత

ఖమ్మం/ వైరా జూలై 30 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో మంగళవారం డ్రై డే నిర్వహించారు. కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా తడి పొడి చెత్తను మున్సిపల్ వారి ట్రాక్టర్ కు అందించాలని తద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటాయి అని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇళ్లల్లో పరిసర ప్రాంతంలో నీటిని తొలగించాలని అన్నారు వార్డు పరిధిలో శానిటేషన్ఇబ్బందులు వున్నాచో మున్సిపాలిటీ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి ఐదో వార్డ్ లో దోమల నివారణకు మలాథిన్ మందును స్ప్రే చేయించారు మురికిగుంటల్లో ఆయిల్ బాల్స్ ను వేయించారు.ఈ కార్యక్రమం లో వార్డ్ ఆఫీసర్ నర్సింహా రావు ఆర్పీ నాగమణి ఆశా వర్కర్ రేణుక నాగరాజు అనిల్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం ..



ఘనంగా ఘట్టమనేనిబాబురావు

జన్మదిన వేడుకలు ...

ఖమ్మం/వైరా జూలై 30 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు

జన్మదినం పురస్కరించుకొని వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఉన్న వృద్ధుల వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా క్యాబినెట్ పిలుపుమేరకు బాబురావు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆంధ్ర తెలంగాణలో ఉన్న అన్ని క్లబ్బులకు బాబురావు వితరణతో అనేక సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని జోన్ పరిధిలో ఉన్న క్లబ్బులన్నీ అన్నదాన కార్యక్రమాలు చేపట్టాయని తెలిపారు. అందులో భాగంగావైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అనంతరం సభ్యులందరూపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ కొల్ల రాంబాబు తాటి కొండ రాము చింతోజు నాగేశ్వరరావు మిట్టపల్లి రాఘవరావు వై బుచ్చి రామారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రుక్మాపూర్ పాఠశాల కి సీలింగ్ ఫ్యాన్ లని అందచేసిన లయన్స్ క్లబ్



చొప్పదండి /కరీంనగర్, జులై 30 (అక్షరం న్యూస్ )

మంగళవారం రోజున చొప్పదండి మండలం రుక్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో రూ. 10,000 విలువైన ఆరు సీలింగ్ ఫ్యాన్లను దాత లయన్ జిల్లా 320జి అడ్మినిస్ట్రేటర్ లయన్ ఎమ్ఎల్ఎన్ రెడ్డి సహకారంతో అందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్ఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వాటి కొరకు చొప్పదండి లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తన వంతు పాత్ర పోషిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, ఎస్వీడీజీ మోర భద్రేశం, సెక్రటరీ మామిడి రాజేష్ పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు కిషోర్, ప్రోగ్రాం చైర్మన్ లయన్ పెద్ది లక్ష్మీకాంతం, కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ వల్లాల క్రిష్ణహరి, లయన్ సభ్యులు దూస రాము, తాటిపెల్లి శివకుమార్, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, శ్రీధర్, సురేందర్, శ్రీవాణి, శారద, ఉమాదేవి, మల్లికార్జున్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్నూర్ పోలీస్ స్టేషన్ కు ఎస్సై ను నియమించారా ?



మద్నూర్ / జులై 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

రాష్ట్ర సరిహద్దుకు ఉన్నటువంటి ఉమ్మడి మండలాలు మద్నూర్, డో%శీ%గ్లికి ఒకటే పోలీస్ స్టేషన్ ఉండటం తో కేసులు పరిష్కారం కాకా మండలాల ప్రజలు ఇబ్బందులు, సమస్యలకు లోనుకావడం జరుగుతుందని ఉమ్మడి మండలాల ప్రజలు తమ ఆవేదనను వ్యక్త పర్చడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీస్ స్టేషన్ కు ఇప్పటి వరకు నూతన ఎస్సై నియమించాకపోవడం తో కింది స్థాయి సిబ్బందికి పని భారం తో పాటు శాంతిభద్రతలకు ఆటంకం కలుగుతుంది. రెండు మండలాల పరిదికి ఒకటే పోలీస్ స్టేషన్ ఉండటం తో ఎస్సై మరియు సరిపడే పోలీస్ సిబ్బంది లేక శాంతి భద్రతలకు ఆటంకం కలుగుతుంది. ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు మద్నూర్ పోలీస్ స్టేషన్ కు ఎస్సై నియమించి మండలాల ప్రజలకు పోలీస్ విభాగం ద్వారా సేవాలు అందిస్తూ గ్రామాలలో ప్రజలకు అవగానా కల్పించి నేరాలు జరగకుండా చాడాలని ప్రజలు కోరుకుంటున్నారు గత వారం రోజులలో మొఘ గ్రామానికి చెందిన వ్యక్తి రాష్ట్ర సరిహద్దులో అనుమానస్పదంగా మృతి పడి ఉండటం తో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో ఉన్నారు. అదే విధంగా డో%శీ%గ్లీ మండల కేంద్రంలో ఇద్దరు తల్లి కూతురు ఒకే తాడు పై ఉరి వేసుకొని చనిపోయిన సంఘటన పాఠకులకు విధితమే, మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఎంబల్ వార్ లక్ష్మి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు జంతువులకు వేటాడే రెండు బాంబులు పెట్టి కుటుంబ సభ్యులకు భయబ్రాంతులకు గురి చేయడం కాకా కుటుంబ సభ్యులను హాని చేసే విధంగా యాదచ్చంగా ఆకాతాయిలు తమ యొక్క పనులు నిర్భయంగా ఎవరికి భయపడకుండా చట్టాలను గౌరవించకుండా శాంతి భద్రతలకు ఆటంకం కలపించడం జరుగుతుంది. రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలానికి ఎస్సై నియమించాకపోవడం తో ఉమ్మడి మండలాల ప్రజలు ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లో ప్రజలకు పోలీస్ సిబ్బందికి స్నేహ పూరిత వాతావరణం కల్పించడానికి వీలు కల్పించడం తో సరిహద్దు పోలీస్ స్టేషన్ కు ఒక ఎస్సై పోస్ట్, పోలీస్ సిబ్బంది నియమించాకపోవడం తో దరఖాస్తుదరులకు న్యాయం జరగక సమస్యలు పరిష్కారం కాకా నానా తంటలు ప్రజలు పడటం జరుగుతుందని ఉమ్మడి మండలాల ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది. ఉన్నటువంటి తక్కువ సిబ్బందితో పోలీస్ సేవాలు ప్రజలకు కలుగటం లేదు. ఇకనైన రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీ తక్షణమే మద్నూర్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సై నియమించి ఉమ్మడి మండలాల ప్రజలకు పోలీస్ సేవాలు అందించలాని మండలాల ప్రజలు కోర్కోవడం జరుగుతుంది.

# రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానాల అమలుకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి...

## ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొనేందుకు వెళు తున్న ఆశా వర్కర్లు అరెస్ట్....



ఖమ్మం/వైరా జూలై 30 (అక్షరంన్యూస్)

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొనేందుకు వెళుతున్న ఆశ వర్కర్లు శైలజ, రేణుక, మల్లేశ్వరి, అదికుమారిలను పోలీసులు అరెస్టు చేసి వైరా పోలీసు స్టేషన్ లో ఉంచారు. అనంతరం వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా, ఆశా వర్కర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారిని అరెస్ట్ చేయడం అవమానకరమైన చర్య అని అన్నారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, సిఐటియు నిరంతరం పోరాటంలో ఆశా వర్కర్లకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం వేంటనే స్పందించి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని భారీ ర్యాలీ..






తెలంగాణ ఉద్యమకారులఫోరం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం...సంక్షేమం కోసం..

జిల్లా కలెక్టర్ కి తెలంగాణ ఉద్యమకారుల విన్నపం...

ఖమ్మం/తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులు కుటుంబాన్ని ప్రక్కన పెట్టి అన్ని తామై వీరోచితంగా పోరాటపటిమను కనబర్చారు. కానీ రాష్ట్రం సిద్ధించాక గత కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్షధోరని

వల్ల ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా నష్టపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలు సంధర్బంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆ పార్టీ గెలుపు కోసం ప్రచారం చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 250

చదరపు గజాల ఖాళీ స్థలము మరియు ఇంటి నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని మరియు ప్రభుత్వా నామినేటెడ్ పోస్టులలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సంధర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కి, జిల్లా మంత్రి లు తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి డా.బి.ఆర్. అంబేద్కర్ ద్వారా విన్నవించుకుంటున్నాం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , ఉద్యమకారులు బొమ్మేరా రామ్మూర్తి , డోకూపర్తి సుబ్బారావు , బత్తిన మధు గౌడ్ , రవిచంద్ర చౌహన్ , పగడాల నరేందర్ , జడల వెంకటేశ్వరావు , షేక్ నాగుల్ మీరా , భట్టు రాజేందర్ నాయక్ , మంచికంటి నరేష్ , లింగనబోయిన సతీష్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , పిట్టల నాగేశ్వరావు , మోదుగు ఆశీర్వాదాం , పసుపులేటి నరసయ్య , చేరుకుపల్లి నాగేశ్వరావు , మిర్యాల నాగరాజు , భూక్యా శ్రీనివాస్ నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , దేవిరెడ్డి విజయ్ , నెల్లూరి అచ్చుతా రావు , పెళ్లూరి విజయ్ కుమార్ , వీరన్న , రమేష్ నాయక్ , తీగలబంజారా సతీష్ , దరిపల్లి వీరబాబు , బురాన్ , అసిఫ్ , వసీమ్ ఖాన్ , మోతుకూరి వెంకటాచారి , జంగిపల్లి రవి , బలిన భాస్కర్ రెడ్డి , అశోక్ సింగ్ , రామకృష్ణ , కోటేష్ యాదవ్ , రెడ్డెబోయిన వరలక్ష్మి , గ్లోరీ , గద్దల స్రవంతి , అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , పమ్మి రవి కళాబృందం తదితరులు పాల్గొన్నారు .

## అత్యవసర సమయం లో రక్త దానం చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోవులకొండ శ్రీనివాస్



చొప్పదండి/ కరీంనగర్, జులై 30 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ లో ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసర సమయంలో రక్తం అవసరం కాగా , చొప్పదండి బిఆరెస్ సీనియర్ నాయకులు గోవుల కొండ శ్రీనివాస్ ఫోన్ ద్వారా విషయం తెలుసు కొని తన బి పాజిటివ్ రక్తాన్ని 9వ సారి డొనేట్ చేసి విలువైన ప్రానాలని కాపాడారు.అత్యవసర సమయంలో రక్త దానం చేసిన సందర్భంగా బ్లడ్ డొనేషన్ మోటివేటర్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్ లయన్ గొల్ల పెల్లి నరేష్ రక్త దాత గోగుల కొండ శ్రీనివాస్ ను అభినందించారు .అలాగే ప్రతి ఒక్క యువకుడు మూడు నెలలకి ,అలాగే పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల సందర్భంగా కూడా స్వచ్ఛద్దంగా ముందుకి వచ్చి రక్త దానం చేసి విలువైన ప్రాణాలని కాపాడాలని నరేష్ కోరారు.

- వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు...
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ
- సభ్యులు యర్రా శ్రీనివాసరావు.
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు.




ఖమ్మం/ వైరా జూలై 30 (అక్షరంన్యూస్)

వ్యవసాయ కూలీల రేట్లు పెంపుదల, రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధరలు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలు కొరకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. వ్యవసాయ కూలీ పనులు రోజురోజుకు తగ్గుతున్న ఈ తరుణంలో ఉన్న పనికి కూడా సరైన వేతనం, కూలి అందక పేదలు, వ్యవసాయ కూలీల కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో జాప్యం చేస్తున్నదని, ముందుగా వ్యవసాయ కూలీల నుండి పథకాల అమలు ప్రారంభించాలని, సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని, 150 రోజులు పని కల్పిస్తామని, కూలి వేతనం రోజువారీగా 400 ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం అమలు చేయాలని, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి అధిక నిధులు కేటాయించాలని, కౌలు రైతులకు 15000 రూపాయలు ఇస్తామని చేసిన వాగ్దానం అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బోడెపుడి వెంకటేశ్వరరావు భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల కార్యదర్శి తూము సుధాకర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముందుగా వక్తలను వేదిక మీదకి వ్యకాసా వైరా పట్టణ కార్యదర్శి గుమ్మా నరసింహారావు ఆహ్వానించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు రెండు రెక్కలు ఆస్తిగా చెమట చుక్కలే పెట్టుబడిగా భూమిపై పనిచేస్తూ పంటలు పండిస్తూ సమాజంలో అందరికీ ఆహారాన్ని అందిస్తున్న వ్యవసాయ కూలీలు అర్ధాకలితో జీవిస్తున్నారని, వీరి అభివృద్ధికి ప్రభుత్వాలు పథకం ప్రకారం కృషి చేయాలని, రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ రంగంలో వివిధ పనులకు వివిధ రేట్లు ప్రకటించిందని, వాటిని అమలుకు రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు గ్రామ కార్యదర్శులు స్థాయిలో అమలయేటట్లు చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంబంధించి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ 100 రోజుల పనిని నేడు 50, 60 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారని, రోజు వేతనం కేవలం 150 రూపాయల నుండి 200 మాత్రమే వస్తుందని, ఇది ఏ మాత్రం కూలీలకు సరిపోయే వేతనం కాదని, కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజులు పని కల్పిస్తూ రోజుకు 600 చొప్పున కూలి ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో 2,50,000 కోట్లు కేటాయించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి సమస్యలు, కూలీరేట్ల పెంపు రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాల అమలు చేయాలని కోరుతూ గ్రామస్థాయిలో చైతన్య పూరితమైన ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని, దశల వారీగా అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, ఐద్వా వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు గుడిమెట్ల రజిత, షేక్ షైనాబీ, సిఐటియు మండల కన్వీనర్ బాజోజు రమణ, రైతు సంఘం నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు, చితనిప్పు చలపతిరావు, మల్లెంపాటి ప్రసాదరావు, సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ గుడిమెట్ల మోహన్ రావు, డివైఎఫ్ఐ అద్యక్ష, కార్యదర్శులు చిత్తారు మురళి, షేక్ నాగుల్ పాషా, షేక్ రెహనా, షేక్ ఫాతిమా, షేక్ మజీద్ బి, వడ్లమూడి మధు, కెన్నెర మోతి, పుచ్చకాయల రామయ్య, పల్లెబోయిన కృష్ణ, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.


## తూము రంగమ్మ కి నివాళులర్పించిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/ తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గంగదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్ర రావు, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస రావు మాతృమూర్తి తూము రంగమ్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ పరామర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు కృష్ణారావు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్, దుక్కిదేవర కృష్ణయ్య తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గుండె పోటుతో ఆదివాసి నాయకుడు పూసం అర్జునరావు మృతి...



**ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన ఆదివాసీ తెగల సమన్వయకర్త కన్నా రాజు సోయం.**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 30 /అక్షరం న్యూస్ : ఆదివాసి కులానికి చెందిన యువ నాయకుడు పూసం అర్జున్ రావు ఆకస్మిక మరణం తీరని లోటని నిరుపేద కుటుంబంలో జన్మించిన అర్జునరావు ప్రైవేటు ఎలక్ట్రిషియన్ గా పని చేస్తూ కుటుంబ బరువు భాద్యతలు మొస్తున్నాడు ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు ఒక అబ్బాయి ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం ఒక అమ్మాయి పదవ తరగతి లిటిల్ ఫ్లవర్స్ స్కూల్లో చదువుతున్నారు..ఒక వైపు కుటుంబ భాద్యతలు నిర్వహిస్తూనే మరో వైపు ఆదివాసి ఉద్యమాలలో చురుకుగా భార్య వసుందర తో కలిసి అనేక రకాల కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఎప్పుడు ఎటువంటి కార్యక్రమం ఉన్న అక్కడికి చేరుకొని నేను సైతం నా జాతి అస్తిత్వం కోసం అంటూ హాజరు అయ్యేవాడు.

మంగళ వారం తెల్ల వారు జామున తీవ్రమైన ఛాతీ నొప్పితో ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్ళనప్పటికి అప్పటికే కొన ఊపిరితో ఉన్న అర్జున్ రావు మృతి చెందారు.

ఆయన మృతి అత్యంత బాధాకరం అని గత నెలలో ఎక్కడో ఆక్సిడెంట్ జరిగినప్పటికి వారిని భద్రాచలం హాస్పిటల్ కి చేర్చి దగ్గరుండి వారికి సేవలు అందించారు.ఈ విధంగా అర్జున్ రావు అనేక రకాల కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఉండేవారు వారి మరణం తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి తెగల నాయకులు బంధు మిత్రులు పాల్గొనీ సంతాపం తెలియచేసారు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు..



కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి..

ఖమ్మం/తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్)

రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేస్తూ రైతుల పక్షపాతిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రైతుల ఖాతాలో లక్షన్నర రుణమాఫీ చేసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రెండో విడత రైతు రుణమాఫీ నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం, మల్లు భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ తుమ్మల.నాగేశ్వరావుకి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాట్టా రాగమయి దయానంద్ కి, తెలంగాణ రాష్ట్ర రైతాంగం తరపున సత్తుపల్లి నియోజకవర్గం రైతులందరి ముఖ్యంగా తల్లాడ మండల ప్రజానీకం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుజ్జర్లపూడి చింటూ..



ఖమ్మం/ తల్లాడ జూలై 30 (అక్షరంన్యూస్)

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రెండో విడత రైతు రుణమాఫీ

1,50 నేరుగా రైతుల ఖాతాలలో జమ చేసినందుకుగాను, తెలంగాణ రాష్ట్ర

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం,మల్లు.భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ తుమ్మల.నాగేశ్వరావుకి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాట్టా రాగమయి దయానంద్ కి, తెలంగాణ రాష్ట్ర రైతాంగం తరపున సత్తుపల్లి నియోజకవర్గం రైతులందరి తరపున ముఖ్యంగా తల్లాడ మండల ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గిరిజన డి ఎల్. ఈ డి కళాశాలలో పదో బ్యాచ్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 30/ అక్షరం న్యూస్ : 2024-26 విద్యా సంవత్సరానికి గిరిజన డి ఎల్. ఈ డి కళాశాలలో(పదో బ్యాచ్) ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కళాశాలలో 50 సీట్లు కలవని, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు మాత్రమే ఈ కళాశాలలో ప్రవేశమునకు అవకాశం కల్పించబడుతుందని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఇంటర్మీడియట్ లో కనీసం 45 శాతం మార్పులతో ఉత్తీర్ణత సాధించాలని, దరఖాస్తు ఫారాలు ఉట్నూరు మరియు ఏటూరు నాగారం ఐటీడీఏలలో లభించునని, దరఖాస్తు చేయు అభ్యర్థులు ప్రిన్సిపాల్ డి ఎల్. ఈ డి కళాశాల, చర్ల రోడ్డు భద్రాచలం నందు సంప్రదించాలని తెలిపారు.గిరిజన డి ఎల్ ఈ డి కళాశాల 2014 -15 విద్యా సంవత్సరంలో ప్రారంభమైందని, ఈ కళాశాల కేవలం ఏజెన్సీ ప్రాంత విద్యార్థులను ఉపాధ్యాయులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిన ఏకైక ప్రత్యేక కళాశాలని, ఈ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎటువంటి అర్హత పరీక్షలు లేకుండా కేవలం మెరిట్ ఆధారంగా సీట్లు ఎంపిక చేయటం కళాశాలకు ఉన్న ప్రత్యేకత అని, ఈ కళాశాలను 2014లో ఏటపాకలో పక్కా భవనాలతో ఏర్పాటు చేసినప్పటికీ, ఆ తర్వాత రాష్ట్ర విభజన సమయంలో ఏటపాక ఆంధ్ర కు వెళ్లడం వలన ఈ కళాశాలను 2015 నుండి గిరిజన బీఈడీ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని, 2014 నుండి ఈరోజు వరకు 9 బ్యాచ్లు పూర్తిచేసుకుని, 450 మంది విద్యార్థులకు ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వడం జరిగిందని, దీనిలో దరిదాపుగా 49 మంది ఎస్జిటి ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం ఉద్యోగాలు చేయడం గర్వకారణంగా చెప్పవచ్చునని, కళాశాలలో మొత్తం 50 సీట్లు ఉండగా కేవలం తెలంగాణ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డీఎడ్ కళాశాల లేకపోవడం వల్ల గిరిజన డీఎల్ఈడి కళాశాలకు ఎస్ సి ఆర్ టి వారి నిర్వహించే ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్, ఇతరాత్ర శిక్షణలో ప్రత్యేక గుర్తింపు ఉందని, 2023 సంవత్సరంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్జీటీ పోస్టులు కేవలం డిఈడి చేసిన వారు మాత్రమే అర్హులని తీర్పు ఇవ్వడంతో గిరిజన డీఎడ్ కళాశాలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుందని ఆయన అన్నారు. ఈ కళాశాలలో ప్రత్యేకతలు, ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన ప్రత్యేక ఏకైక కళాశాల అని,ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా అనగా పూర్తిగా మెరిట్ ద్వారా సీట్ల కేటాయింపు, ప్రతి సంవత్సరం 100% డిస్టింక్షన్ లో ఫలితాలు, కళాశాల ప్రాంగణంలో మహిళలకు ప్రత్యేకమైన హాస్టల్ సదుపాయం, విద్యార్థులకు ప్రత్యేకమైన లైబ్రరీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధనా ప్రక్రియలో టెట్ మరియు డీఎస్సీ సంబంధించిన అంశాలు, పాఠ్యాంశాలతో పాటు బోధించుట, టి ఎల్ ఎం వర్క్ షాప్స్, సెమినార్స్, డిబేట్స్ పరీక్షలు నిర్వహించుట, నాణ్యమైన విద్యాబోధన,థియరీ మరియు ప్రాక్టికల్ లో సమ ప్రాధాన్యత కల్పించుట, ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కళాశాల దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 25 సెప్టెంబర్ 2024 వరకు అందజేయాలని, మరిన్ని వివరములకు ప్రిన్సిపాల్ వై.కె. డి, భవాని చరవాణి 9959575539,7981255624 నెంబర్లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ డాక్టర్ వైద్యుడి.. పై దాడి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూలై 29 అక్షరం న్యూస్: మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మహేందర్ , మంగళవారం సాయంత్రం విధులు ముగించుకొని తన సొంత గ్రామమైన పెద్దపల్లి జిల్లా లో నిట్టూరు గ్రామానికి వెళుతున్న క్రమంలో, మార్గమధ్యలో వెన్నంపల్లి బూరుగుపల్లి గ్రామాల మధ్య గుర్తుతెలియని వ్యక్తులు నంబర్ ప్లేట్ లేని కారు లో వచ్చి డాక్టర్ పై దాడి చేయగా, సంఘటన స్థలంలోనే తల పగలి గాయాలు అవ్వడం తో కారులో ఉన్న మరో వ్యక్తి స్థానికులు కలిసి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. పెద్దపల్లి నుండి కరీంనగర్ హాస్పిటల్ కి తరలించినట్లు సమాచారం. ఇంకా పూర్తి సంఘటన సంబంధించిన విషయాలు తెలియాల్సి ఉంది.

# రైతులు పోడు వ్యవసాయం చేసుకోవడానికి హక్కు పత్రాలు అందించిన ...జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

### ఎంతవరకు ఉందో అంతవరకే సాగు చేసుకోవాలి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 30/ అక్షరం న్యూస్ : అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి సభలో తీర్మానం చేసిన గిరిజన రైతులకు వారి యొక్క భూములను ప్రత్యేకంగా సర్వే చేసి డిఎల్సి సమావేశంలో ఆమోదించిన తర్వాతనే గిరిజన రైతులు పోడు వ్యవసాయం చేసుకోవడానికి హక్కు పత్రాలు అందించడం జరిగిందని భూమి ఎంతవరకు ఉందో అంతవరకే సాగు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు సూచించారు.మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని గౌరారం అటవీ రేంజ్ పరిధిలోని పైడిపల్లి గ్రామంలోని రైతులు తమను వ్యవసాయం చేసుకోకుండా ఫారెస్ట్ వారు అడ్డుకుంటున్నారని 23 మంది గిరిజన రైతులు హైకోర్టులో పిటిషన్ వేయగా హైకోర్టు ఆదేశాల మేరకు ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఆ గిరిజనులకు సంబంధించిన భూములను ఫారెస్ట్ అధికారులు గిరిజన రైతుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. ముందుగా భూములకు సంబంధించిన ప్రతి అంశం ఫారెస్ట్ అధికారులు మరియు గిరిజన రైతుల ద్వారా అడిగి అనంతరం భూములను పరిశీలించగా పట్టా పాస్ బుక్కు ప్రకారము రైతులకు గ్రామంలోని గ్రామసభలో తీర్మానించి, డీఎల్సీ సమావేశంలో ఆమోదించిన ప్రకారము సర్వే నెంబర్ తో సహా పట్టా పాస్ పుస్తకంలో భూములు నమోదు చేయడం జరిగిందని, గతంలో ఫారెస్ట్ కు సంబంధించిన చెట్లను నరికి పోడు వ్యవసాయము చేసుకుంటూ ఉండేవారని, ప్రభుత్వం పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చిన తర్వాత హక్కు పత్రాలలో ఉన్న భూమినే కాక ఫారెస్ట్ కు సంబంధించిన భూమిని కూడా చెట్లను నరికివేసి వ్యవసాయం చేసుకుంటున్నారని,మాకు అన్యాయం జరిగిందని ఫారెస్ట్ వారు మా పంటలను ధ్వంసం చేస్తున్నారని గిరిజన రైతులు హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని, తీరా భూములు పరిశీలించాక వారికి సంబంధించిన భూమి కాక ఫారెస్ట్ భూమిని కొందరు గిరిజనులు ఆక్రమించినట్టు మా దృష్టికి వచ్చిందని, పట్టా పాస్ పుస్తకం ప్రకారము ఉన్న భూమి గురించి గిరిజనులకు అర్థమయ్యేలా వివరించగా, కొందరు గిరిజనులు ఫారెస్ట్ వారికి సహకరించి వారి పట్టా పుస్తకంలో ఉన్న భూమిని చదును చేసుకొని పంటలు పండించుకుంటున్నారని ఆయన అన్నారు. గిరిజన రైతులు మీ గ్రామంలోనే గ్రామసభను పెట్టి మీరు ఆమోదించిన తర్వాతనే మీకు హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఇకముందు ఫారెస్ట్ భూమిలో ఉన్న చెట్లను నరికి పాడు చేయకూడదని, భూమిలోనే పంటలు పండించుకోవాలని వర్షాధార పంటలే కాకుండా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే చేపల చెరువులు, మునగ ప్లాంటేషన్ మరియు ఇతర కూరగాయల పంటలు, పండ్లతోటలను పెంచుకొని మీ కుటుంబాలను పోషించుకోవాలని, అందరూ కలిసికట్టుగా ఉండి గిరిజన రైతులు వృద్ధిలోకి రావాలని ఆయన వారికి సూచించారు. ప్రస్తుతం మీకున్న భూమి గురించి ఫారెస్ట్ వారితో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన గిరిజన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, ఎఫ్ ఆర్ ఓ కనకమ్మ, దుమ్ముగూడెం తాసిల్దార్ మణిధర్, మరియు గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ కు దక్కుతుంది

- పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన రైతులు
- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు తీరని అన్యాయం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రసంగించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి టౌన్ జూలై 30 అక్షరం న్యూస్

దేశంలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిన చరిత్ర లేదని ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం బడ్జెట్ పై ప్రసంగించారు గత ఏడాది వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్ లో భాగంగా 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు రుణమాఫీ చేసేందుకు ఎంతగానో శ్రమించారని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు గత ప్రభుత్వ హయాంలో రైతులకు తీరని అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ పాలనలో రైతులు విసిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగు విడుతల వేసిన డబ్బులు వడ్డీలకే సరిపోయాయని అన్నారు రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రుణమాఫీ చేస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికలు సమీపించే సమయంలో కొంతమందికే రుణమాఫీ చేశారని అనేక మంది రైతులకు రుణమాఫీ చేయలేదని దీంతో రైతులు అప్పుల పాలయ్యారని విమర్శించారు రైతుబంధు ఒకటే సర్వరోగ నివారిణి అని భావించిన గత ప్రభుత్వం రుణమాఫీ సక్రమంగా చేయలేదని ఇతర పథకాలను కొనసాగించలేదని అన్నారు ప్రకృతి వైపరీత్యాలు తెగుళ్ల వల్ల పంటలు నష్టపోతే రైతులను ఆదుకునేందుకు పంటల బీమా పథకాన్ని అమలు చేయలేదన్నారు 2019 నుంచి ఈ పథకం రాష్ట్రంలో అమల్లో లేకుండా పోయిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు గత ఏడాది యాసంగి సీజన్లో పెద్దపల్లి జిల్లాలో కురిసిన వర్షాలకు అనేక మంది రైతులు పంట నష్టపోయారని కేవలం 6 కోట్ల 90 లక్షల రూపాయలు మాత్రమే పరిహారాన్ని అందజేసి మిగతా రైతులకు రావాల్సిన 21 కోట్ల వేల రూపాయల పరిహారాన్ని అందజేయలేదన్నారు ఇసుక మేటలు వేసిన పంటలకు కూడా ఒక రూపాయి ఇవ్వలేదన్నారు రుణమాఫీ పథకం అయ్యేదా అని ప్రతిపక్ష బీఆర్ఎస్ బిజెపి లు విమర్శలు చేస్తున్నాయని అది సరైంది కాదని చెప్పారు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా డిసెంబర్ 9 నాటికి తీసుకున్న రుణాలపై వడ్డీతో సహా చెల్లిస్తామని ప్రకటించినదని వివరించారు అయితే మొత్తానికి వడ్డీ చెల్లించడం లేదని ప్రతిపక్ష నేతలు అవగాహన రాహిత్యంలో మాట్లాడడం సరైనది కాదని హితవు పలికారు పంటల సాగు విషయంలో బిఆర్ఎస్ భారతీయ జనతా పార్టీలు రైతులను ఇబ్బందులకు గురి చేశాయని పేర్కొన్నారు దొడ్డు బియ్యం తీసుకోబోమని కేంద్ర ప్రభుత్వం చెబితే సన్న వడ్లు మాత్రమే పండించాలని పత్తి పంట వేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి రైతులను అయోమయానికి గురిచేశాయని అన్నారు. రైతులకు మంచి చేస్తే ఏ ప్రభుత్వాన్ని అయినా ఆశీర్వదిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రైతుల్లో ప్రగాఢమైన విశ్వాసం నెలకొందని చెప్పారు రుణమాఫీ విషయంలో ఎక్కడైనా అవంతరాలు తలెత్తితే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే సవరించి సదరు రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రతిపక్షాలకు సూచించారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి రైతుల పక్షాన ఎమ్మెల్యే విజయరమణ రావు మరొకసారి ధన్యవాదాలు తెలిపారు.

# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా జీవి వి ఎస్ ఆర్కే చారి..



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 30/ అక్షరం న్యూస్ : ఇంపాక్ట్ ఫౌండర్ మాస్టర్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు స్థాపించిన ఇంపాక్ట్ ఫౌండేషన్ వారు ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ అనే లక్ష్యంతో నిర్వహించిన ట్రైన్ ద ట్రైనర్స్ శిక్షణ శిబిరంలో భద్రాచలం కు చెందిన ఎల్ఐసి ఏజెంట్ జీవివి ఎస్ ఆర్ కె చారి 30 రోజులఆన్ లైన్ లో రెండు రోజులు సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన ఆఫ్ లైన్ సెషన్స్ లోనూ పాల్గొని ట్రైనింగ్ పొంది ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా సర్టిఫికెట్ పొంది ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైలర్ గా అర్హత పొందారు. ఈ సందర్భంగా జీవి ఆర్ కె చారి మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్నుఈ ప్రముఖ నటులు, మరియు లైఫ్ కోచ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్పొరేట్ డెవలప్మెంట్ ట్రైనర్ శ్రీ కె వి ప్రదీప్ ,మాస్టర్ మోటివేటర్ నాగేశ్వరరావు లా చేతుల మీదుగా అందుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం బంధం టీం సుధీర్ బంధం ఆధ్వర్యంలో ఇన్చార్జి త్రినాథ్ అద్భుతంగా ఈ 30 రోజుల ఆన్లైన్ లో ట్రైనింగ్స్ నిర్వహించారు ఇందులో ట్రైనేర్స్ గా మమ్మల్ని మలిచిన విధానం అద్భుతం అద్వితీయం అని కొనియాడారు. అలాగే రెండు రోజుల ఆఫ్లైన్ సెషన్ లో కూడా ఈ 30 రోజుల్లో మాకు ఇచ్చిన ఆయుధాల్ని (సబ్జెక్టు)ఎలా వాడాలో కులం కుషాంగ వివరించడం జరిగిందని అన్నారు. ఈ ట్రైనింగ్ వలన వ్యక్తిగతంగా మనం సామాజికంగా కూడా అభివృద్ధి చెందవచ్చని అభిప్రాయపడ్డారు. అలాగే అవసరమైన వారికి ట్రైనింగ్ కూడా ఇవ్వచ్చు మోటివేషనల్ స్పీకర్ గా మారొచ్చు పబ్లిక్ స్పీకర్ గా మారొచ్చు లైఫ్ కోచ్ గా మారొచ్చు ఇలా ఎన్నో అవకాశాలు ఈ ట్రైనింగ్ ద్వారా పొందగలిగామని స్పష్టం చేశారు. నేను ట్రైనర్ గా మారడానికి అవకాశం కల్పించిన గంప నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు అభివందనాలు తెలియజేస్తున్నాను అలాగే అత్యద్భుతంగా మమ్మల్ని తీర్చిదిద్దిన బంధం టీం సుధీర్ కి త్రినాధ్ కి మరియు ఈ 32 రోజులు కోఆర్డినేటర్స్ గా, మెంటార్స్ గా కో మెంటర్స్ గ వ్యవహరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. అంతేకాకుండా ఇంపాక్ట్ ఫౌండేషన్ వారు గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో మెగా ఇంపాక్ట్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ఆగస్టు నెలఒకటి రెండు మూడో తేదీల్లో హైదరాబాదులోని హరిహర కళాభవంలో మెగా ఇంపాక్ట్ నిర్వహిస్తున్న మోటివేషన్ క్లాసులో రకరకాల స్కిల్స్ నేర్పిస్తారని తెలియజేశారు. ఇప్పుడున్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్లాలనుకుంటున్న ప్రతి ఒక్కరూ హాజరు కావచ్చని కోరారు. ఈ మూడు రోజులు నిర్వహించే మెగా ఇంపాక్ట్ కార్యక్రమంలో ఎందరో మోటివేటర్స్ ఇన్స్పిరేషనల్ స్పీకర్స్ అనుభవిజ్ఞులు తమ తమ అనుభవాలను సమాజంలో ఉన్నత స్థితికి చేరాలనుకునే ప్రతి ఒక్కరికి తెలియజేస్తారని అన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు ఈ మెగా కార్యక్రమంలో పాల్గొని మీలో ఉన్న స్కిల్స్ ని డెవలప్ చేసుకుని అభివృద్ధి చెందాలని జీవి ఆర్కే చారి కోరారు

# రాయన్‌లో ఆకట్టుకున్న ధనుష్: మహేశ్ బాబు




హైదరాబాద్, జూలై 30 ( (అక్షరంన్యూస్)
ధనుష్ హీరోగా సందీప్ కిషన్, విజయ్ కాళిదాసు, దుషారా విజయన్, ఆపర్ణ బాలమురళి ప్రధాన పాత్రదారులుగా నటించిగా ఇటీవల థియేటర్లలో విడుదలై కలెక్షన్ల సునామీ సృష్టిస్తోన్న చిత్రం 'రాయన్' విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతున్నది. ఈ చిత్రాన్ని కథానాయకుడు ధనుష్ స్వయంగా రచన చేసి దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ప్రేక్షకుల నుంచే కాకుండా తెలుగు, తమిళ సినీ సెలబ్రిటీల నుంచి కూడా ఊహించని విధంగా రెస్పాన్స్ వస్తోంది. సినిమాను పొగుడుతూ తమ తమ సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టులు పెడుతున్నారు.. తాజాగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఈ రాయన్ సినిమాను తిలకించి మూవీ గురించి తన అభిప్రాయాన్ని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. రాయన్ సినిమా అసాంతం ధనుష్ తన నటనతో ఆకట్టుకున్నాడని అంతేగాక బ్రిలియంట్‌గా డైరెక్ట్ చేశాడని ప్రకాశ్ రాజ్, సందీప్ కిషన్, ఎస్జే సూర్య ఇతర నటీనటులు అదర్భుతంగా నటించారని, మ్యాస్ట్రో రెహమాన్ సంగీతం ఎలక్ట్రిఫైయింగ్ ఉందని ఇది ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అంటూ చిత్రంపై పొగడ్తల వర్షం కురిపించారు. ÷ఖనికి ధనుష్ స్పందిస్తూ మీరు మా రాయన్ సినిమాను చూడడం ప్రశంసించడం హృదయాలను తట్టింది, మా టీమ్ అంతా థ్రిల్ ఫీలయ్యామని అన్నారు. ఎస్జే సూర్య మీ ట్వీట్ మాకు ఎంతో సపోర్టింగ్ ఉంది లవ్లీ ట్వీట్ లవ్ యూ బాబు గారు అంటూ రీ ట్వీట్ చేయగా సందీప్ కిషన్ , అపర్ణ బాల మురళిలు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల కిషోర్ దర్శకత్వంలో రవితేజ

హైదరాబాద్, జూలై 30 ( (అక్షరంన్యూస్)
రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమా ఈ ఆగస్టు 15న విడుదలకి సిద్ధం అవుతోంది. హరీష్ శంకర్ దర్శకుడు, ఈ సినిమా అజయ్ దేవగన్ నటించిన హిందీ సినిమా 'ది రైడ్' సినిమాకి అనువాదం. ఈ సినిమా తరువాత రవితేజ దర్శకుడు గోపీచంద్ మలినేనితో సినిమా చెయ్యడానికి ఒప్పుకున్నారు. వారిద్దరి కాంబినేషన్ లో ఇది నాలుగో సినిమా. ఇంతకు ముందు వారిద్దరూ కలిపి 'డాన్ శీను', 'బలుపు', 'క్రేక్' సినిమాలు చేశారు. ఇప్పుడు వీరిద్దరూ కలిపి నాలుగో సినిమాకి శ్రీకారం చుట్టారు, ఇందులో శ్రీలీల కథానాయిక. ఈ సినిమా తరువాత రవితేజ ఇంకొక సినిమా కూడా ఒప్పుకున్నారని తాజా సమాచారం. 'నేను శైలజ' లాంటి మంచి విజయాన్ని అందించిన కిషోర్ తిరుమల ఈ సినిమాకి దర్శకుడిగా పని చేస్తారని తెలుస్తోంది. కిషోర్ తిరుముల చివరి సినిమా 'ఆడవాళ్ళు మీకు జోహార్లు', శర్వానంద్ ఇందులో కథానాయకుడు. ఇది 2022లో వచ్చింది. ఆ తరువాత కిషోర్ తిరుమల తన కథపై పనిచేస్తూ వున్నారని, ఈమధ్యనే రవితేజకి కథని వినిపించడం జరిగిందని కూడా తెలిసింది. కథ నచ్చి రవితేజ సినిమా చెయ్యాలని నిర్ణయించుకున్నట్టుగా కూడా తెలుస్తోంది. అయితే ఈ సినిమాని ఎవరు నిర్మిస్తారు అనే విషయం కూడా కొన్ని రోజుల్లో తెలియనుంది చెపుతున్నారు. కిషోర్ తిరుమల మంచి దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు, అలాగే క్లీన్ సినిమాలు నిర్మిస్తారని కుటుంబం అంతా చూసీ విధంగా వుంటాయి. కిషోర్ మంచి రచయిత కూడాను. ఇప్పుడు కిషోర్ తిరుమల, రవి తేజ కాంబినేషన్ లో రాబోయే ఈ సినిమా ఒక మంచి కుటుంబ



కథా చిత్రంగా ఉండబోతోందని అంటున్నారు.

# థగ్‌లైఫ్‌లోకి నాజర్, అభిరామి




హైదరాబాద్, జూలై 30 ( (అక్షరంన్యూస్)

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే ఇందులో బడా స్టార్స్ నటిస్తుండగా.. తాజాగా మరో ఇద్దరూ నటీనటులు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. సీనియర్ నటుడు నాజర్, అభిరామి ఈ చిత్రంలో నటించనున్నట్లు తెలుపుతూ నిర్మాణ సంస్థలు రాజ్‌కమల్ ఫిల్మ్స్, మద్రాస్ టాకీస్ సంస్థలు పోస్టర్లు షేర్ చేశాయి. కమల్‌హాసన్ చిత్రంలో మరోసారి భాగం కావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని అభిరామి తెలిపారు. 2004లో ఆమె కమల్ హాసన్ సినిమా 'విరుమండీ'లో నటించారు. మళ్లీ 20 ఏళ్లకు ఆయన చిత్రంలో అవకాశం రావడం.. అదీ మణిరత్నం దర్శకత్వంలో చేస్తుండడం కలలా ఉందన్నారు. నిర్మాణ సంస్థ పోస్ట్‌ను రీ షేర్ చేసిన అభిరామి 'కలలు కనడం




ఎప్పటికీ ఆపకండి? ఎందుకంటే ఏదో ఒకరోజు అవి నిజమవుతాయి' అని రాసుకొచ్చారు.ప్రస్తుతం ఆమె నాని హీరోగా తెరకెక్కుతోన్న 'సరిపోదా శనివారం'లోనూ నటిస్తోంది. థగ్‌లైఫ్ కథ విషయానికొస్తే.. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందుతోంది. 'నాయకన్' లాంటి హిట్ తర్వాత కమల్‌హాసన్ – మణిరత్నం కాంబోలో 36 ఏళ్లకు వస్తోన్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో దీనిపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇందులో త్రిష కథానాయిక. అలీ ఫజల్, పంకజ్ త్రిపాఠీ, శింబు మలయాళ నటుడు జోజు జార్జ్, హీరో గౌతమ్ కార్తీక్, ఐశ్వర్య లక్ష్మీ ఇందులో కీలక పాత్రలు పోషించనున్నారు. ఎ.ఆర్.రెహమాన్ స్వరకర్త.

# గద్దర్ అవార్డులపై టాలీవుడ్ మౌనం

**సిఎం రేవంత్ రెడ్డి అసహనం**

హైదరాబాద్, జూలై 30 ( (అక్షరంన్యూస్)
తెలుగు చలనచిత్ర పరిశ్రమ టాలీవుడ్ పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గద్దర్ అవార్డులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి స్పందన లేకపోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక నంది అవార్డులను గద్దర్ అవార్డులతో భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ కొత్త కార్యక్రమాన్ని ఎలా సమర్థవంతంగా అమలు చేయాలనే దానిపై అభిప్రాయాన్ని, సూచనలను అందించాలని తెలుగు చిత్ర పరిశ్రమను సీఎం రేవంతరెడ్డి కోరారు. అయితే ఈ విషయంపై సినీ పరిశ్రమ మౌనంగా ఉందని ఆయన అన్నారు.ప్రముఖ తమిళ రచయిత, ఉద్యమకారుడు శివశంకరికి 'విశ్వంభర డాక్టర్ సి. నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం' ప్రదానం సందర్భంగా రేవంత రెడ్డి కామెంట్స్ చేశారు. 'తెలుగు చిత్ర పరిశ్రమలో చేసిన కృషికి, విజయాలకు గౌరవంగా గద్దర్ అవార్డులను ప్రకటించాం. దీనిపై కార్యచరణ సిద్ధం చేయమని పరిశ్రమను కోరాం. సినీ పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం బాధాకరం' అని ముఖమంత్రి అన్నారు.

# తంగలాన్ చిత్రీకరణలో చర్మ సమస్యలు

**అనుభవనాలను వివరించిన మాళవిక**



హైదరాబాద్, జూలై 30 ( (అక్షరంన్యూస్)
పా.రంజిత్ దర్శకత్వంలో చియాన్ విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' చిత్రంలో నటించడం వల్ల చర్మ వ్యాధుల బారిన పడినట్టు మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ తెలిపారు. బడా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా.. దర్శకుడు పా.రంజిత్ కు చెందిన నీలం ప్రొడక్షన్‌తో కలిసి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో తెరకెక్కించారు. కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ బంగారు గనుల్లో పనిచేసే తమిళ కూలీల ఇతివృత్తంతో పీరియాడికల్ మూవీగా దర్శకుడు పా.రంజిత్ రూపొందించారు. ఈ సినిమా నిర్మాణంలో ఎదురైన అనుభవాలను మాళవిక మోహనన్ తాజాగా వివరించారు. 'ఈ మూవీలో వైవిధ్యభరితమైన పాత్రలో నటించాను. వేషధారణ కూడా అలాగే ఉంటుంది. ప్రతి రోజూ మేకప్ వేసుకునేందుకు కనీసం నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టేది. ఎర్రటి ఎండల్లో ఈ సినిమా షూటింగ్ జరిగింది. సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే నేత్ర సమస్యలతో పాటు చర్మవ్యాధులతో ఇబ్బంది పడ్డాను. దీనికి కారణం.. మండిపోయే ఎండలు. పాత్ర కోసం వాడిన దుస్తులు. వేసిన మేకప్. దాదాపు ఐదారు మంది స్కిన్ స్పెషలిస్టుల (వైద్యులు)ను సంప్రదించాల్సి వచ్చింది' అంటూ మాళవిక మోహనన్ ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తనకు ఎదురైన అనుభవాలను వివరించారు.

# తెలుగులో శ్రీలీల దూకుడు



హైదరాబాద్, జూలై 30 ( (అక్షరంన్యూస్)
తెలుగు నాట వరుస భారీ సినిమాలతో దూసుకుపోతోంది అచ్చ తెలుగు సోయగం శ్రీలీల ఈ యేడు గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ముద్దగుమ్మ ఈమధ్య సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి తన ఎడ్యుకేషన్ పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో సెలవు లభించినప్పుడల్లా విహార యాత్రలు చేస్తోంది. ప్రైవేట్ కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొంటోంది. ÷ాజాగా శ్రీలీల ఓ మ్యాగ్జిన్ కోసం బంగారు వర్ణం డ్రెస్‌లో దర్శనమిచ్చి అహుతులను షాక్‌కు గురి చేసింది.ఇంతకుముందు కన్నా కాస్త గ్లామర్‌ను జత చేసి హోయలు పోతూ తన అభిమానులకు సరికొత్త ట్రీట్ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## లక్ష్మితండాలో ఘనంగా సీత్లా పండుగ



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 30:** మండలంలోని లక్ష్మితండాలో సీత్ల భవాని (దాటుడు పండుగ) వేడుకలు తండావాసులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం సంప్రదాయాలకు అనుగునంగా కన్నుల పండుగగా నిర్వహించుకొని ఐక్యత చాటారు. డప్పు చప్పుళ్లతో గిరిజన మహిళలు నవదాన్యాలను నెత్తిన పెట్టుకొని గ్రామ సమీపంలోని పచ్చిక బీడులో సీతా భవాని దేవత వడకు చేరుకున్నారు. అక్కడ దేవత రాతి విగ్రహాలను ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని దేవతకు మొక్కుకున్నారు. పశువులు, మేకలను దాటించారు. వర్గాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని దేవతకు మొక్కుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపజేసే మాలోతు సర్పింపా మాజీ ఉప సర్పంచ్ ముద్రాదత్ బానోతు బీమా, గంగమ్మ, బానోతు శ్రీను,కమలమ్మ తదితరులు

## వైశ్యకమ్యూనిటీ అధ్వర్యంలో మహాకాళి అమ్మవారికి లలిత పారాయణం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 30 (అక్షరం న్యూస్):** ఆషాఢ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో మంగళవారం వైశ్యకమ్యూనిటి అధ్వర్యంలో మహిళలు అమ్మవారికి మహాకాళి లలిత పారాయణం, మణిద్వీప వర్ణన పాటించారు.ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి పాటలతో అలరించారు.సాక్ష్యాత్తు ఆ జగత్ జనని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీర్వాదాలు ప్రజలందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు.అమ్మవారి పారాయణం పూర్వజన్మ సుకృతమని మహిళలు కొనియాడారు.మహాకాళి పారాయణంతో ఆలయ ప్రాంగణమంతా భక్తి పారవశ్యంతో పులకించిపోయింది.అనంతరం అమ్మవారికి మహిళలు మంగళహారతి సమర్పించి నిండు మనసుతో మహాకాళిని స్మరించుకున్నారు.అమ్మవారి కోసం ఇష్టంగా చేసిన నైవేద్యాలు,తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైశ్య కమ్యూనిటీ మహిళలు నేరెళ్ల పద్మావతి,దువ్వ ఉమారాణి,పద్మ,తమ్మిశెట్టి,సుజాత,గంప మంజుల,సులోచన, రమాదేవి,వసంత, సునంద,స్వప్న,పద్మ, భవాని,పుష్పాలత,విజయ,స్వరూప,లక్ష్మి,దీపిక లక్ష్మి లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి పత్రాలులేని ఇసుక లారీ పట్టివేత




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ )జూలై 30:** ఎలాంటి అనుమతులు లేకుండా ఎటూరునాగారం నుండి హైదరాబాద్ కు ఇసుక తరలిస్తున్న లారీని మండలంలోని కోమల్ల టోల్ గేట్ వద్ద పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకోని పోలీస్ స్టేషన్కు తరలించారు. లారీ యాజమాని రామిడి మహిపాల్ రెడ్డి, లారీ డ్రైవర్ కట్రోత్ విజయ్ను పోలీసులు అదుపులోకి తీసుకోని ఇసుక లోడ్తో ఉన్న లారీని పంచ్ల సమక్షంలో స్వాధీనపర్చుకొని రిపోర్టు ఇచ్చారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. పెట్రోలింగ్ లో హెడ్ కానిస్టేబుల్ కె.నర్సయ్య. కానిస్టేబుళ్లు నవీన్ కుమార్, యుగేందర్ పాల్గొన్నారు.

## హత్నూరలో మల్లారెడ్డి నారాయణ ఉచిత వైద్య క్యాంప్...

**మెదక్, బ్యూరో, హత్నూర, జూలై, 30( అక్షరం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రం హత్నూర లో గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు వైద్య శిబిరం క్యాంపులో గ్రామంలో ఉన్న రోగులు అధిక సంఖ్యలో వచ్చి సంయోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పి నరేందర్ మాజీ వార్డు సభ్యులు అసిఫ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ లింగం రాములు రోశయ్య మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ డాక్టర్స్ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన టీజీఎస్ ఆర్టీసీ ప్రమాద రహిత వారోత్సవాలు





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 30 (అక్షరం న్యూస్):** వేములవాడ ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు ముగిశాయి ఈనెల 30 వరకు చేపట్టిన వారోత్సవాల్లో వివిధ రకాల సేవ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలియజేశారు. ముగింపు రోజు బస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ విచ్చేసి నేటి కార్యక్రమం గురించి డ్రైవర్లు మరియు డిపో సిబ్బందితో మాట్లాడి డ్రైవింగ్ చేయనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చక్కగా వివరించి చెప్పారు అలాగే ఇట్టి కార్యక్రమంలో వేములవాడ డిపో యందు ఆక్సిడెంట్ లేకుండా డ్రైవింగ్ చేసిన ముగ్గురు డ్రైవర్లను ఎంపిక చేసినారు 1) టి వెంకటస్వామి 21 సంవత్సరాలు 6 నెలలు సర్వీస్ 2)జిందం మురళీధర్ 19 సంవత్సరాల ఆరు నెలలు 3) జి రత్నాకర్ రెడ్డి 19 సంవత్సరాల 9 నెలల సర్వీస్ పూర్తి చేసుకుని ఇప్పటివరకు ఎలాంటి ప్రమాదం చేయకుండా సర్వీస్ పూర్తి చేశారు ఈ ముగ్గురికి వేములవాడ పట్టణ సిఐ వీరా ప్రసాద్ మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ వేములవాడ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జ్ సత్యనారాయణ మరియు సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య సిబ్బంది పిఆర్ఓ, శ్రీనివాస్ యాదవ్ తో పాటు డిపో సిబ్బంది డ్రైవర్లు కండక్టర్లు పాల్గొన్నారు.

# విధికుక్కల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- విధి కుక్కల నియంత్రణకు చర్యలేవి...
- విధి కుక్కల నియంత్రణలో అధికారుల అలసత్వం తో నిండు ప్రాణాలు బలిగొంటున్నాయి...
- విధి కుక్కలను జనవాసాలకు దూరంగా వదిలిపెట్టాలి...
- విధి కుక్కల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి...
- విధి కుక్కల దాడుల్లో పిల్లలు, మహిళలు, వృద్దులు మృత్యువాత పడుతున్నారు...
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రేబిస్ ఇంజక్షన్ అందుబాటులో ఉంచాలి...
- రేబిస్ వ్యాధి చికిత్సను ఆరోగ్య శ్రీ పథకం లో చేర్చి ప్రభుత్వ, ప్రయివేట్ వైద్యాశాలలో ఉచిత వైద్యం అందించాలి...
- అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి...



**మహబూబాబాద్ /గార్ల /జులై 30/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంతోపాటు, ఇరవై గ్రామపంచాయతీ లలో విధికుక్కల బెడదా విపరీతంగా ఉంది. విధి కుక్కలకు కూడా మనుషుల లాగే జీవించే హక్కు ఉంది. అయితే విధి కుక్కలను జనవాసాలకు దూరంగా వదిలిపెట్టి, వాటికోసం ప్రత్యేక షెల్టర్లు ఏర్పాటు చేసి ఆహారం అందించాలి. కానీ ఎక్కడ కూడా ఇలాంటి చర్యలు చేపట్టడంలేదు. విధి కుక్కల నియంత్రణలో ప్రభుత్వల నిర్లక్ష్యం మూలంగా నిండుప్రాణాలు బలిగొంటున్నాయి. విధి కుక్కల నియంత్రణ కొరకు ఆడ కుక్కలు గర్భం దాల్చే సీజన్ మొదలు కాకముందే వాటికీ పిల్లలు పుట్టకుండా శస్త్ర చికిత్సలు చేయాలి. విధికుక్కల దాడుల్లో పిల్లలు, మహిళలు, వృద్దులు మృత్యువాత పడుతున్నప్పటికీ అధికారులకు పట్టింపులేదు. విధి కుక్కల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి చేసి వాటికీ ఆహారం అందించాలి. విధి కుక్కల బెడదా ఉన్న ప్రాంతాల్లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి కాల్ సెంటర్లు, టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలనీ, ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే విధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి





- దీక్షా ధర్నా జంతర్ మంతర్ లో దళితులు తరలి రావాలి.
- టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బొడ్డు లచ్చయ్య

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 30 (అక్షరం న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర టిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ పిలుపుమేరకు ఆగస్టు 6,7వ తేదిన చలో ఢిల్లీ జంతర్ మంతర్ జరిగే మహా ధర్నాకు దళితులు అధిక సంఖ్యలో తరలి రావాలని టిఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొడ్డు లచ్చయ్య పిలుపునిచ్చారు, మంగళవారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులతో తిప్పాపూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొడ్డు లచ్చయ్య మాట్లాడుతూ వర్గీకరణకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ప్రభుత్వాలు వర్గీకరణ పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయాని రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆగస్టు 6, 7వ తేదీన మహాధర్నా జరుగుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆనాడు సుష్మా స్వరాజ్ హైదరాబాద్ నడిబొడ్డున బహిరంగ సభలో 100 రోజులో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారు,పది సంవత్సరాలు గడిచిన నెరవేర్చలేదని మండిపడ్డారు, ఎన్నికల ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దళితులు సభను ఏర్పాటు చేసి ఎంతో ఆశతో ఎదురు చూసిన అందరిని నిరాశపరిచి, కమిటీ వేస్తామని నేటికీ వర్గీకరణ పట్ల ఊసే లేదన్నారు, మాదిగ ఉప కులాలకు మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ రానున్న పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జోగిని శంకర్, మాజీ వార్డ్ సభ్యులు రిక్షా రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుంకపాక శ్రీనివాస్, ఎల శ్రీనివాస్, గుడిసె దేవయ్య, సుంకపాక తిరుపతి, సుంకపాక దేవరాజ్, మిడిదొడ్డి గంగరాజు, కొల్లూరి రాజు, అబ్బాస్ సుంకపాక ప్రశాంత్, యూత్ సభ్యులు కళ్లేపల్లి జగన్ బొడ్డు అభిషేక్, మెరుగు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులంతా సమ్మె పోరాటానికి సిద్ధం కండి

- సమ్మెతోటే హక్కుల సాధన పోరాడి సాధించుకున్న హక్కుల రక్షణ సాధ్యం
- ఇఫ్టు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పిలుపు




**జ్యోతి నగర్ జులై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎన్టిపిసి ఐఎఫ్టియుకార్యాలయంలో ఎన్టిపిసి బ్రాంచ్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్ టి పి సి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమతో అనేక అవార్డులు పొందుతున్నది. చేసిన ఒప్పందాలను సైతం యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయకుండా వేధింపులకు గురిచేస్తుంది. పోరాడి సాధించుకున్న హక్కులను సైతం కాలరాస్తున్నది.

- కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లపై గతంలోనే ఒప్పందం కుదిరినా యాజమాన్యం నేటికీ అమలు చేయడం లేదు.
- తెలంగాణ ప్రాజెక్టులో కార్మికుల పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించాలి.
- ఏడాది పరిమితితో కూడిన గేట్పాస్లు జారీ చేయాలి.
- కార్మికుల వైద్య పరీక్షల అంశం ఎత్తివేయాలి.
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీసు వెరిఫికేషన్ విధానం తొలగించాలి.
- సెక్యూరిటీ కోసమని ప్రారంభించిన పంచింగ్ పద్ధతిని వేతనాల కోసం వినియోగించరాదు.
- 60ఏళ్ల వయసు దాటిన కార్మికుల గేట్పాస్ల నిలిపివేత సరికాదు.ధన్వంతరి ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయాలి .

గత వేతన ఒప్పందం 15 ఆగస్టు 2022న ముగిసింది. దీంతో కొత్త వేతన సవరణ కోసం అదే ఏడాది ఆగస్టు 22న ఎన్టీపీసీ ప్రాజెక్టు లేబర్ గేట్ వద్ద కాం ట్రాక్టు కార్మికులు, కార్మిక సంఘాల నేతలు ఎన్టీపీసీ యాజమాన్యం, కార్మిక సంఘాలు, కార్మిక శాఖ అధికారుల సమక్షంలో కాంట్రాక్టు కార్మికుల వేతన సవరణపై జరిగిన ఒప్పందం అమలు కాకపో వడం బాధాకరం. కార్మికులకు హక్కులు కల్పిం చకపోవడం, శాంతియుత ఉద్యమాలపై లాఠీచార్జి చేయడం శోచనీయం. కాంట్రాక్ట్ కార్మికులంతా తమ హక్కుల సాధనకై సమ్మెకు సిద్ధంగా ఉండాలని సమ్మె తోటే హక్కుల పరిరక్షణ సాధ్యమని కాంట్రాక్టు కార్మికులందరికీ భారత కార్మిక సంఘాల సమాఖ్య ప్రగతిశీల కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ పిలుపునిస్తున్నది. కలిసి వచ్చే అన్ని శక్తులను కలుపుకొని కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం అవసరమైతే సమినోటీసి ఇచ్చి సమ్మెకు అయినా సిద్ధంగా ఉన్నామని కాంట్రాక్టు కార్మికులంతా కూడా సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి,ఎన్టిపిసి బ్రాంచ్ అధ్యక్షులు మార్త రాములు ప్రధాన కార్యదర్శి తూల్ల శంకర్, గుమ్మడి వెంకన్న గూడూరి వైకుంఠం,నాయకులు గొల్లపల్లి చంద్రయ్య మాటేటి పోషం, ఇనుగాల రాజేశ్వర్, కలవల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కార్మికులకు రూ.10,000 వేతనం చెల్లించాలి

**- స్వచ్ఛ కార్మికులకు గౌరవవేతనం చెల్లించాలని మున్సిపల్ కమిషనర్**
**- ఏఐటీయూసీ వినతి**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.30/ అక్షరం న్యూస్:** స్వచ్ఛభారత్ పేరుతో ఇంటింటి చెత్త సేకరిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి మున్సిపాలిటీ నుంచి 10వేల వేతనాలు చెల్లించాలని, హరితహారం పేరుతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు బండి నాగేశ్వరరావు, అన్నారు వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ స్వామికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా జీతభత్యాలు లేకుండా ఇంటింటి చెత్త సేకరణ చేస్తూ మున్సిపాలిటీకి అనేక అవార్డురాటానికి కారణమైన స్వచ్ఛ కార్మికులను వేతనాలు చెల్లించి ఆదుకోవాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు మున్సిపాలిటీలో స్వచ్ఛ కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తున్నారని అదే తరహాలో పాల్వంచ మున్సిపల్ స్వచ్ఛ కార్మికులకు కూడా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు వివరించిన సమస్యలపై స్పందించిన కమిషనర్ స్వామి తన పరిధిలో ఉన్న సమస్యలన్నిటిని త్వొర్తిగతిన అమలు చేయటానికి చర్యలు చేపట్టుతున్నట్టు, ఉన్నతాధికారుల పరిధిలో ఉన్న సమస్యలపై జిల్లా, రాష్ట్ర అధికారులకు లేఖ ద్వారా తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, వనపర్ల జకరయ్య, వల్లపు యాకయ్య, శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, కార్మికులు దారావత్ బాలాజీ, నాగరాజు, యాకుబ్ పాషా తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మైనారిటి గురుకుల విద్యార్థులకు యూనిఫాం అందించండి

**- మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.30/ అక్షరం న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనారిటీ గురుకుల విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాంలు తక్షణమే అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి.యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జూన్ 1న కళాశాలలు, జూన్ 12న పాఠశాలలు ప్రారంభమై నెల దాటినా, నేటి వరకు విద్యార్థులకు మైనారిటీ గురుకుల సంస్థ వారు యూనిఫాంలను అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది 204 మైనారిటి గురుకుల పాఠశాలలు, 204 మైనారిటీ గురుకుల కళాశాలలో సుమారు 1,25,218 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని, వీరందరూ యూనిఫాంల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, యూనిఫాంల పంపిణీలో జాప్యం వల్ల విద్యార్థులలో తీవ్ర అసౌకర్యం, అసమానతలు ఏర్పడుతున్నాయని, విద్యార్థులలో సమానత్వం, క్రమ శిక్షణని పెంపొందించటంలో యూనిఫాంలు కీలక పాత్ర పోషిస్తాయని, అటువంటి యూనిఫాం అందకపోవటంతో విద్యార్థులలో మనోధైర్యం దెబ్బతినటమే కాకుండా, విభజన కూడా కనిపిస్తుందని, కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా గల గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు యూనిఫాం లు అందించి వారిలోని వేరుబాటు తనాన్ని రూపుమాపాలని కోరారు.

## కాంక్రీట్ టాక్ అద్భుతమైన విజయం!

**- కాంక్రీట్ నిర్మాణాల జీవిత చక్రాన్ని పర్యవేక్షించడం" అనే అంశంపై గొప్ప సెమినార్**




**హైదరాబాద్ సిటీ/ జులై.30/ అక్షరం న్యూస్:** నిర్మాణ పరిశ్రమలో ఆవిష్కరణలు మరియు వృద్ధిని ప్రోత్సహించే ఇలాంటి మరిన్ని సహకారాలు మరియు ఈవెంట్‌ల కోసం మేము ఎదురుచూస్తున్నామని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. అదానీ సిమెంట్, ఎసిసి మరియు అంబుజా సిమెంట్, ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్ (ఐసిఐ)తో కలిసి సంయుక్తంగా హైదరాబాద్‌లోని మందార్ రెస్టారెంట్‌లో "ఎంబెడెడ్ సెన్సార్‌లను ఉపయోగించి కాంక్రీట్ నిర్మాణాల జీవిత చక్రాన్ని పర్యవేక్షించడం" అనే అంశంపై కాంక్రీట్ టాక్‌ను నిర్వహించాయి. కాంక్రీట్ నిర్మాణాల జీవిత చక్రాన్ని పర్యవేక్షించడానికి ఎంబెడెడ్ సెన్సార్‌లను ఉపయోగించే వినూత్న విధానంపై తన నైపుణ్యాన్ని పంచుకున్న మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన డా.శ్రీ కళ్యాణ రామ ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో నిపుణుల బృందం ఐసీఐ చైర్మన్ వెంకటేశ్వరరావు, సి.ఏడుకొండలు, టెక్నికల్ హెడ్, కృష్ణనున్ణి, టెక్నికల్ హెడ్,ఆరిఫ్ షేక్, ఏరియా మేనేజర్ సేల్స్, తౌసీఫ్ నజీర్, టెక్నికల్ సర్వీసెస్ ఇంజినీర్, పి.వెంకటేశ్వర్లు, టెక్నికల్ సర్వీసెస్ ఇంజినీర్, అవినాష్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్, దానిష్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్, నరసింహ, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ పాల్గొని ఆకట్టుకునే చర్చలు మరియు విలువైన జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా ఈవెంట్ భారీ విజయాన్ని సాధించింది. దీనిని చిరస్మరణీయమైన సాయంత్రం చేసినందుకు ముఖ్యాతిథులు, భాగస్వాములకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 30(అక్షరం న్యూస్):** ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేల ఇవ్వాలని గతంలో సమ్మె చేస్తే ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంతో పాటు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు రాష్ట్ర కమిటీ ఛలో హైదరాబాద్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం నుండి నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఆశా కార్యకర్తలను అరెస్టు చేసి ములుకనూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు మాట్లాడుతూ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం మహిళలను అర్ధరాత్రి అరెస్టులు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి సమస్యలు, అసంతృప్తి తెలిపే హక్కు ఉంటుందని నిర్బంధంతో అణిచివేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతున్నారు.

# పార్టీ ప్రతిష్టను దిగజార్చే చర్యలకు స్వస్తి పలకాలి



GARLA MANDAL CONGRESS COMMITTEE
GARLA MANDAL, MAHABUBABAD DIST

DHANIYAKULA RAMARAO
Mandala Congress Party President,
Cell :9440827364

Address :
Gopalapuram (v), Garla (M)
Mahabubabad Dist-507210

Ref :

మీ
ధనియాకుల రామారావు
అధ్యక్షుడు
మండల్ కాంగ్రెస్ పార్టీ - గార్ల



**- కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు తావు లేదు...**
**- పార్టీ విచ్ఛిన్నకర చర్యలు సహించేది లేదు...**
**- పార్టీని బలహీన పరిచి, ఎమ్మెల్యే ను విమర్శించే వారిపై చర్యలు తీసుకోవాలి...**
**- మండల, జిల్లా పార్టీ అనుమతి లేకుండా గ్రూపు రాజకీయాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి...**
**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి కి విన్నవించిన మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు...**

**మహబూబాబాద్ /గార్ల /జులై 30/అక్షరం న్యూస్:** గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోస్తూ ఇతర పార్టీల నాయకులతో కలిసి పార్టీని విచ్ఛిన్నం చేసే దిశగా అడుగులేస్తూ, గందరగోళం సృష్టిస్తున్న కొందరిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. గార్ల మండల పార్టీ, మహబూబాబాద్ జిల్లా పార్టీ అనుమతి లేకుండా గ్రూపు రాజకీయాలకు ఆజ్యం పోస్తూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. స్థాయి మరిచి, అసత్య ప్రచారాలు చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేయడం విచారకరం అన్నారు. పుల్లూరు వేదికగా రహస్యంగా గ్రూపు రాజకీయాలు చేస్తూ, పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రైతు వేదికలలో రుణమాఫీ విషయమై వీడియో కాన్ఫరెన్స్ ఉండగా హాజరు కాకుండా, అత్యుత్సాహంతో వీడియో కాన్ఫరెన్స్కు ముందు పాలాభిషేకం నిర్వహించారని తెలిపారు. స్వలాభం కోసం కొందరు చేస్తున్న ప్రచారాలకు పార్టీ శ్రేణులు అయోమయంలో పడొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకులు, ఇతర పార్టీల నాయకులతో కలిసి చేస్తున్న గ్రూపు రాజకీయాల వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. పార్టీ విచ్ఛిన్నకారులు, గ్రూపు రాజకీయాలు చేస్తూ, పార్టీకి చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్న వారిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి కి విన్నావించ్చుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు తెలిపారు.

## దేశంలోని ఎన్‌టిపిసి పవర్ స్టేషన్లలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు

# కోల్ ఇండియా వేతనాలు ఇవ్వాలి

**- టి శ్రీనివాస్. ఐ ఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి.**

**జ్యోతి నగర్ జులై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి. ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా కమిటీ సమావేశం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో విద్యుత్ డిమాండ్ ఉందని దేశంలో ఉన్నటువంటి 24 ఎన్టీపీసీ లలో ప్రధానంగా పేర్మినెంట్ కార్మికులు పని చేసేవాళ్లు ఇవాళ పెర్మనెంట్ కార్మికుల స్థానంలో 95% మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని కేవలం ఐదు శాతం మాత్రమే పర్మనెంట్ కార్మికులు పని చేస్తున్నారని భవిష్యత్తులో ఎన్టిపిసి రంగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి, షేర్లు అమ్మడానికి బహిరంగ మార్కెట్లో సిద్ధంగా ఉందన్నారు.

ఎన్ టి పి సి లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవోలు ఏదైతే వేతనాలు ఉన్నాయో ఆ వేతనాలు కానీ స్థానికంగా వచ్చే అలవెన్సులు కానీ ఏ విధంగా చూసినా కార్మికులకు సరిపోవుటలేదు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేవు అందుకని ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ ఈ ఎన్టీపీసీ ప్లాంట్ల లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించినటువంటి వేతనాలు పెంచడానికి ముందుకు రావాలని కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలనీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అన్నారు.






సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇచ్చే పరిస్థితి లేదని ఎన్ టి పి సి విద్యుత్ రంగం ఒక కీలక పరిశ్రమగా ఉంది. గనుక కోల్ ఇండియా తరహా హై పవర్ కమిటీ వేతనాలు ఇచ్చే విధంగా దేశంలోని ఎన్ టి పి సి ఒక కీలక రంగ పరిశ్రమ కాబట్టి దేశవ్యాప్తంగా పెర్మనెంట్ కార్మికులకు అగ్రిమెంట్లు జరిగే సందర్భంలో కాంట్రాక్టు కార్మికులకు కూడా కొలిండియా తరహా హై పవర్ కమిటీ వేతనాలు నిర్ణయించాల్సిన అవసరం ఉందని అన్నారు. హై పవర్ వేతనాల కోసం ఎన్ టి పి సి కూడా దేశవ్యాప్తంగా దానికి ఒక కమిటీ వేసి వేతనాలు నిర్ణయించాలని ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. భవిష్యత్తులో కార్మికవర్గం జాతీయ స్థాయిలో వేతనాల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అందుకోసం జరిగే ఉద్యమాలలో పోరాటాలలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు.

లిఈ సమావేశంలో ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, నాయకులు బి బుచ్చయ్య, ఆర్ రాయ మల్లు, పెరిక వెంకటస్వామి, ఓ సుధాకర్, డి నరసయ్య, రాజేశం, వెంకటేష్, శంకర్, నరసింగరావు, తిరుపతి.లి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 11న 'నల్లవజ్రం' పురస్కారాలు



**- నల్ల వజ్రాలగని గోదావరిఖనిలో జాతీయస్థాయి కళోత్సవాలు**
**- నిర్వహిస్తున్న తారా ఆర్ట్స్ అకాడెమీ**
**- జయప్రదం చేయండి**
**- ఇప్టా జాతీయ సమితి నాయకులు కె.స్వామి, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా పిలుపు**

**జ్యోతి నగర్ జులై 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించాలని, మరుగున పడుతున్న కళను వెలికితీయాలని, వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన అతిరథ మహారథులను సత్కరించాలని, తెలుగు తేజాన్ని దశదిశలా చాటాలనే సత్సంకల్పంతో, సదాశయంతో ఏర్పడిన సంస్థ తారా ఆర్ట్స్ అకాడమీ అని ఇప్టా జాతీయ సమితి నాయకులు కె. స్వామి, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా అన్నారు.

మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రఖ్యాత కళామందిరం హైదరాబాద్ త్యాగరాయగాన సభలో ఏర్పడిన నాటినుండి రాష్ట్రీయంగా, జాతీయంగా, అంతర్జాతీయంగా అనేక వేదికలపైన వందలాది మంది కళాకారులను పరిచయం చేసి, విభిన్న కళారూపాలను ప్రదర్శింపజేసిన సంస్థ తారా ఆర్ట్స్ అకాడమీ అని అన్నారు. అండమాన్ నుండి అమెరికాదాకా అనేకమంది కళాకారులను తీసుకువెళ్లి గొప్ప సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ప్రతిష్టాత్మక తానా మహాసభల్లో కూడా తారా ఆర్ట్స్ అకాడమీ తరఫున కళా ప్రదర్శన ఇవ్వడం అంటే మన తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం అన్నారు. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ఈసారి ఆగస్టు 10, 11 తేదీల్లో మన గోదావరిఖనిలో జాతీయస్థాయి ఉత్సవాలు నిర్వహించడానికి పూనుకోవడాన్ని అందరూ స్వాగతించాలన్నారు. సింగరేణి బిడ్డగా.. గోదావరిఖనివాసిగా గత 25 సంవత్సరాల నుండి కళాకారులుగా, కళాసేవకులుగా అనేక ప్రాంతాల్లో అవార్డులు అందుకున్న సంకె రాజేష్ మన ఊరి ఘనతను చాటి చెప్పటానికి, సింగరేణి ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేయడానికి ఈ కళోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఉత్సవాల్లో వివిధ రాష్ట్రాల నుండి కళా ప్రదర్శనలు నిర్వహించడంతోపాటు సింగరేణి ప్రాంతం నుండి ఎదిగినటువంటి సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు, మన నల్లబంగరు నేలతో పేగు బంధం, ఇతరత్రా అనుబంధం ఉన్నటువంటి వారిని 'నల్లవజ్రం' అనే కీర్తి పురస్కారంతో సత్కరించి, గౌరవించుకునే ప్రత్యేక కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా గత 30, 40 ఏళ్లుగా అనేక రంగాల్లో కృషి చేసిన, చేస్తున్న సింగరేణి పారిశ్రామిక ప్రాంతం ప్రముఖులను ఎంపిక చేసి సన్మానించడం మహత్కార్యంగా అభివర్ణించారు. సింగరేణి అంటేనే సిరులవేణి, మట్టిలో మాణిక్యాలకు, కళా రత్నాలకు నిలయమైన భూమి అంటూ వందలాదిగా అనేకమంది, అనేక రంగాల్లో సేవలందిస్తున్నప్పటికీ.. అంతమందిని ఒకేసారి సత్కరించడం సాధ్యం కాదు గనుక ఇక నుండి ప్రతియేటా 'నల్ల వజ్రం' పురస్కారాలు ఉంటాయని ప్రకటించారు. గౌరవ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ గారు, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ , మేయర్ బంగి అనిల్ కుమార్ ఆశీస్సులు అందజేసి సంపూర్ణ సహకారం అందిస్తామని, అండదండలు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక రాజకీయ, కార్మిక నాయకులు, తమ సహాయ సహకారాలు అందించి, ఈ ఉత్సవాలను జయప్రదం చేయడం ద్వారా మన ఖని ఖ్యాతిని చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో మేకల శ్రీధర్ యాదవ్, ప్రముఖ దర్శకుడు దామెర శంకర్, కనకం రమణయ్య, దయా నర్సింగ్, ఇనుముల రాజమౌళి, కాసిపాక రాజమౌళి, కొండ్ర రాధాకృష్ణ, చంద్రపాల్, మేజిక్ హరి, సోగాల వెంకటి, మేకప్ అంజయ్య, నరాల తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609